సాక్షి 24|7

కృష్ణాజిల్లా

సోమవారం
1-1-2018





2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు సాక్షి

కూతురి చెంతకే కన్నతల్లి

జి.కొండూరు (మైలవరం):


మృతిచెందిన తల్లీ కూతురు రూతమ్మ, రాజేశ్వరి (ఫైల్)

మైలవరం శివారులోని దర్గా సమీపంలో జాతీయరహదారిపై శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో సేగిరెడ్డిపాడు గ్రామానికి చెందిన మందా రాజేశ్వరి (19) అక్కడికక్కడే మృతి చెందగా ఆమె తల్లి మందా రూతమ్మ (40) విజయవాడ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం తుది శ్వాస విడిచింది. తల్లీకూతురు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో ఆ కుటుంబ సభ్యుల వేదనలు మిన్నంటాయి. మృతదేహాలు సందర్శించిన గ్రామస్థులు సైతం కన్నీటి పర్యంతమయ్యారు. రూతమ్మ, రాజేశ్వరి మృతదేహాలను వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త జోగి రమేష్ సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. మండల పరిషత్ అధ్యక్షుడు వేములకొండ తిరుపతిరావు, పార్టీ మండల కన్వీనర్ మందా జక్రధరరావు (జక్రి), తదితర నాయకులు నివాళులర్పించారు.

సాక్షి 24|7

కృష్ణా జిల్లా

సోమవారం 1-1-2018



ఆదివారం అర్ధరాత్రి విజయవాడలో యువత కేరింతలు



విజయవాడలో సందడి చేసిన డీజే

NEW జోష్

చెలికి పంపిన వాట్సప్ సందేశంలా.. రివ్వున ఎగిరిన రాకెట్‌లా.. తుపాకీ వదిలిన తూటాలా.. అప్పుడే ఏడాది గడిచిపోయింది. ఎన్నో అనుభూతులు, మరెన్నో అనుభవాలు, కాసేపు కవ్వింతలు, మరికాసేపు పులకింతలు.. 365 రోజులు ఇట్టే మాయమైపోయాయి. కాలం తీరే అంత బాస్. ఎప్పుడు నవ్విస్తుందో తెలియదు. ఎప్పుడు బాధిస్తుందో తెలియదు. కానీ, వీటన్నింటినీ కాసేపు పక్కకు నెట్టేసి గడియారంలో పెద్దముల్లు చిన్నముల్లు 12 మీదకు రాగానే చిన్నాపెద్దా అంతా కలిసి ఉత్సాహమై ఎగిరారు. ఆనందమై ఎంజాయ్ చేశారు. నూతన సంవత్సరానికి జిల్లావ్యాప్తంగా అంగరంగ వైభవంగా స్వాగతం పలికారు.

22లో

పుస్తకాల పండగొచ్చిందోచ్

- నేటి నుంచి 11వ తేదీ వరకూ 29వ పుస్తక మహోత్సవం
- వేదిక : విజయవాడలోని స్వరాజ్యమైదానం
- సమయం : మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 9 గంటల వరకూ
- ప్రవేశం : ఉచితం
- స్టాల్స్ : మొత్తం 300



10లో

అభినందన మందారమాల



మెయిన్‌లో..

కొత్త డీజీపీగా ఎం.మాలకొండయ్య ఆదివారం బాధ్యతలు చేపట్టారు. మంగళగిరిలోని ఆరో బెటాలియన్ పోలీస్‌గ్రౌండ్‌లో మాజీ డీజీపీ సాంబశివరావుకు మాలకొండయ్యతో పాటు పోలీసులు ఇలా వీడ్కోలు పలికారు.

ఇలా అయితే ఎలామ్మా..

- దుర్గగుడి ఈవోకు ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రశ్న
- ఆరోపణలు వస్తే కష్టం
- తగు జాగ్రత్తలు తీసుకోవాలని సున్నితంగా హెచ్చరిక
- అంతా సరిచేసు కుంటామని ఈవో సమాధానం

మెయిన్‌లో..

భారీగా పందెం కోళ్లు స్వాధీనం

పెంపకందారుడిని అరెస్టు చేసిన పోలీసులు

చిట్టినగర్ : సంక్రాంతి పందేల కోసం పెంచుతున్న కోళ్ల స్థావరంపై ఆదివారం కొత్తపేట పోలీసులు దాడి చేశారు. 30 పందెం కోళ్లతో పాటు నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... అంబాపురం గ్రామపంచాయితీ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్డు చివరన ఉన్న సుందరయ్యనగర్ కట్ట ప్రాంతంలోని ఓ రేకుల షెడ్డులో భారీగా పందెం కోళ్లను పెంచుతున్నారని పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో పోలీసులు ఆ షెడ్డును పరిశీలించగా 30 కోళ్లను పందేలకు సిద్ధం చేస్తున్నట్లు గుర్తించారు. షెడ్డులో కోళ్లను పెంచుతున్న బాలి గోవిందును అరెస్టు చేశారు. ఈ వ్యవహారం వెనుక ఎవరైనా ఉన్నారా అనే దిశగా పోలీసులు విచారణ చేపట్టారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడి పందేల కోసం భారీగానే పెంపకాలు చేస్తున్నారని సమాచారం.

రిటైర్డ్ పోలీసులకు ఆత్మీయ వీడ్కోలు



పోలీసు సిబ్బందిని సత్కరించి వీడ్కోలు పలుకుతున్న సీపీ గౌతం సవాంగ్

విజయవాడ: విధి నిర్వహణలో భాగంగా కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీసు స్టేషన్లలో సుదీర్ఘ కాలం ఉద్యోగబాధ్యతలు నిర్వర్తించి ఆదివారం పదవీ విరమణ చేసిన తొమ్మిది మంది పోలీసు సిబ్బందిని ఆదివారం సీపీ డి. గౌతం సవాంగ్ సన్మానించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. రిటైర్డ్ అయిన వారిలో సూర్యారావుపే పేట ఎస్సై ఎం. భగవాన్‌దాస్, పీపీఆర్‌బీ ఎస్సై బి. బాబూరావు, పటమట ఎస్సై రెహమాన్ జానీ, సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ ఏ.ఆర్.ఎస్.ఐ. అబ్దుల్ ఖదీర్, సిటీ స్పెషల్ బ్రాంచ్ హెడ్‌కానిస్టేబుల్, కేవీడీ ప్రసాద్, 2వ ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ వి.ఆర్.ఎం. కృష్ణ, మహిళా పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ డానియేల్ రాజు, సిటీ ఆర్మ్‌డ్ రిజర్వ్ హెడ్‌కానిస్టేబుల్ కె.వి. ప్రసాదరావు, భవానీపురం పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ సత్యనారాయణ ఉన్నారు.

బస్సు ఢీకొని వ్యక్తి మృతి

చిట్టినగర్ : ద్విచక్రవాహనాన్ని బస్సు ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి నైనవరం ఫ్లై ఓవర్‌పై చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మోపెడ్ వెనుక కూర్చుని ఉన్న వ్యక్తి మరణించగా, మోపెడ్‌ను నడుపుతున్న వ్యక్తి తలకు హెల్మెట్ ధరించడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం పూర్ణానందపేటకు చెందిన సయ్యద్ షరీఫ్ (35) పాముల కాల్వ సమీపంలోని ఓ వెల్డింగ్ షాపులో హెల్పర్‌గా పని చేస్తుంటాడు. ఆదివారం సాయంత్రం పని ముగించుకుని ఇంటికి బయలుదేరాడు. షేక్. ఖాజాకు చెందిన ద్విచక్రవాహనం నడుపుతుండగా, షరీఫ్ వెనుక కూర్చున్నాడు. నైనవరం ఫ్లై ఓవర్ పైకి వచ్చే సరికి ఎదురుగా వస్తున్న బస్సును మోపెడ్ ఢీ కొట్టింది. దీంతో మోపెడ్ నడుపుతున్న ఖాజా చిన్న పాటి గాయాలతో బయటపడగా, షరీఫ్ తలకు గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంతో ఫ్లై ఓవర్‌పై పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిపిపోయింది. ఘటనపై సమాచారం అందుకున్న సీఐ దుర్గారావు ఫ్లై ఓవర్‌పైకి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అశ్రునయనాలతో అంత్యక్రియలు

పుల్లూరు(మైలవరం): మైలవరంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారికి ఆదివారం మండలంలోని పుల్లూరులో గ్రామస్తులు అశ్రు నయనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఒకే కుటుంబానికి చెందిన వారు నలుగురు ఒకే రోజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడాన్ని గ్రామస్తులు, ముఖ్యంగా ఎస్సీకాలనీ వాసులు జీర్ణించుకోలేక పోతున్నారు. సగ్గుర్తి లత (40), గరికపాటి నాగమణి (25), మందా రాజేశ్వరి(19), గరికపాటి నాగేశ్వరరావు(34), మందా రూతమ్మ(40) మృతిచెందారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో ఆయా గ్రామాల్లో విషాదఛాయలు అలముకొన్నాయి. సగ్గుర్తి లత, గరికపాటి నాగమణి, గరికపాటి నాగేశ్వరరావులు పుల్లూరు గ్రామానికి చెందిన వారు కావగడంతో గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. మందా రాజేశ్వరి, మందా రూతమ్మలు జి.కొండూరు మండలం చేగిరెడ్డిపాడు గ్రామానికి చెందిన వారు కావడంతో ఆ గ్రామంలోనే అంత్యక్రియలు చేశారు.

కేసు నమోదు: రోడ్డు సంఘటనపై కారు నడిపిస్తున్న రాహుల్ అనే ఇంజినీరింగ్ విద్యార్థిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. అతివేగంగా కారు నడిపి ప్రమాదానికి కారకుడైనట్లుగా కేసు పెట్టామని పోలీసులు తెలిపారు.

ఉత్సాహంగా సాక్షి పండుగ సంబరాలు

- 8వ డ్రా విజేత ప్రాఫిట్ షూ కంపెనీ కస్టమర్
- మొగల్రాజపురంలోని మిత్రా ఆటో ఏజెన్సీస్‌లో డ్రా నిర్వహణ
- డ్రా తీసి విజేతను ప్రకటించిన ఏడో డ్రా విజేత
- ఈ నెల 6 వరకూ పండుగ సంబరాలు
- ప్రధాన స్పాన్సర్ సోనోవిజన్



సాక్షి పండుగ సంబరాలలో ఎనిమిదో డ్రా తీసి విజేతను ప్రకటిస్తున్న ఏడో డ్రా విజేత ఎస్మాయిల్ బాషా

లబ్బీపేట(విజయవాడతూర్పు): పదిహేను రోజుల పాటు నిర్వహించనున్న సాక్షి పండుగ సంబరాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. సంబరాల్లో భాగంగా 8 వ డ్రా ఆదివారం మొగల్రాజపురంలోని మిత్రా ఆటో ఏజెన్సీస్ షోరూమ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడో డ్రా విజేత ఎస్‌కే ఇస్మాయేల్ బాషా డ్రా తీసి విజేతను ఎంపిక చేసారు. ప్రాఫిట్ షూకంపెనీ కస్టమర్ విహారి విజేతగా నిలిచి బంపర్ బహుమతి రూ. లక్ష నగదు బహుమతిని గెలుచుకున్నారు. అనంతరం పలువురు కస్టమర్‌లు, షోరూమ్ సిబ్బంది డ్రా తీసి ఐదుగురిని కన్సోలేషన్ బహుమతులకు ఎంపిక చేసారు. డ్రా తీసేందుకు పలువురు కస్టమర్‌లు అమితాసక్తి చూపుతున్నారు. కార్యక్రమంలో మిత్రా ఆటోఏజెన్సీస్ జీఎం ఎన్ఎల్‌వీ ప్రసాద్, సేల్స్ మేనేజర్ పి. రోహిణికుమార్, సాక్షి విజయవాడ యాడ్స్ మేనేజర్ జెఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. డిసెంబరు 23న ప్రారంభమైన పండుగ సంబరాలు ఈ నెల 6 వరకూ కొనసాగనున్నాయి.

ఎనిమిదో డ్రా విజేతలు వీరే....

మొగల్రాజపురంలోని మిత్రా ఆటోఏజెన్సీస్ షోరూమ్‌లో నిర్వహించిన 8వ డ్రాలో బంపర్ బహుమతి రూ. లక్ష నగదు విజేతగా ప్రాఫిట్ షూ కంపెనీ కస్టమర్ విహారిక నిలిచారు. మొదటి కన్సోలేషన్‌ను సోనోవిజన్ కస్టమర్ టి.వెంకటేశ్వరరావు, రెండో కన్సోలేషన్‌ను మిత్రా ఆటోఏజెన్సీస్ కస్టమర్ కె.కీర్తి, మూడో కన్సోలేషన్‌ను కె.కీర్తి, నాలుగో కన్సోలేషన్‌ను కె.రమ్య, ఐదో కన్సోలేషన్‌ను జి.శ్వేత గెలుచుకున్నారు.

స్పాన్సర్‌లు వీరే....

సాక్షి పండుగ సంబరాల్లో ప్రధాన స్పాన్సర్‌గా సోనోవిజన్ వ్యవహరిస్తుండగా, సపోర్టెడ్ బైగా కళానికేతన్, పవర్డ్ బైగా బిగ్‌సీ మొబైల్స్ వారు వ్యవహరిస్తున్నారు. కో స్పాన్సర్స్‌గా రాధామాధవ్ టయోటా, ధారాస్, రాపోర్టు షూ కంపెనీ, మారుతీ సుజికీకి చెందిన మిత్రా ఆటో ఏజెన్సీస్, వరుణ్ మోటార్స్ , సంతోష్ మోటార్స్‌లు వ్యవహరిస్తున్నారు. గిఫ్ట్ స్పాన్సర్స్‌గా ట్విల్స్, దుర్గా మెగా ఫర్నిచర్ మార్ట్, నిత్యం వంటనూనెలు, సెల్‌కాన్ మొబైల్స్, వైట్‌హౌస్‌లున్నాయి.

చాలా బాగుంది



ఐదేళ్లుగా ప్రతి సంవత్సరం సాక్షి ఆధ్వర్యంలో పండుగ సంబరాలు నిర్వహిస్తూ, విజేతలుగా నిలిచిన కస్టమర్స్‌కి నగదు బహుమతులు అందచేయడం చాలా బాగుంది. ఒక దినపత్రిక ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం. సాక్షి పండుగ సంబరాలకు కస్టమర్స్ నుంచి మంచి స్పందన లభిస్తుంది. అందరూ డ్రాల పట్ల ఆసక్తిగా చూస్తున్నారు. ఐదేళ్లుగా తాము కూడా పండుగ సంబరాల్లో భాగస్వాములం కావడం సంతోషంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నా....

ఎన్ఎల్‌వీ ప్రసాద్, జీఎం మిత్రా ఆటో ఏజెన్సీస్

చిత్తూరు నుంచి విజయవాడ వచ్చా....



తాము ఆల్టో కారును కొనుగోలు చేసేందుకు తొలుత చిత్తూరు జిల్లా మదనపల్లెలో బుక్ చేశాం. అక్కడ సిల్వర్ కలర్ లేకపోవడంతో ఆ కలర్ కారు కోసం విజయవాడ వచ్చి సంతోష్ మారుతీ షోరూమ్‌లో కారును కొనుగోలు చేశాం. ఆ సమయంలో పండుగ సంబరాలు కూపన్‌లు ఇవ్వగా, వాటిని పూర్తి చేసి, డ్రాప్ బాక్స్‌లో వేసిన తర్వాత కస్టమర్ కాపీలను అక్కడే టేబుల్‌పై వదిలి వస్తుండగా, సిబ్బంది పిలిచి వాటిని మా అన్నయ్యకు ఇచ్చారు. కాగా శనివారం ఫోన్ చేసి చెప్పగా తొలుత నమ్మలేదు. షోరూంకు ఫోన్ చేసి నిర్ధారించుకున్నాను.

ఎస్‌కే ఇస్మాయేల్ బాష, ఏడో డ్రా విజేత, మదనపల్లి

దొంగనోట్లు పేరుతో మోసం

నిందితులను అరెస్టు చేసిన పోలీసులు



దొంగనోట్లు పేరుతో మోసం చేసే విధానాన్ని వివరిస్తున్న నిందితుడు ఏసురత్నం

నూజివీడు : అసలు నోట్లు ఇస్తే మూడు రెట్లు దొంగనోట్లు ఇస్తామని ప్రలోభపెట్టి చివరకు దొంగనోట్లు కూడా ఇవ్వకుండా మోసం చేస్తున్న నలుగురు వ్యక్తులను ముసునూరు ఎస్ఐ కె.శివనారాయణ పట్టుకున్నట్లు డీఎస్పీ వల్లూరి శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఖమ్మం జిల్లా వేంసూర్‌కు చెందిన జూపూడి ఏసురత్నం, సత్తుపల్లి పట్టణంలోని మసీదు సెంటర్‌కు చెందిన షేక్ గుంషావలీ, రామిశెట్టి నరేష్, షేక్ నాగుల్‌మీరా లు బృందంగా ఏర్పడి మోసాలు చేస్తున్నారు. వీరు ముందుగా ఒకటికి మూడు రెట్లు ఇస్తామని ప్రలోభపెట్టి కావాలని వచ్చిన వారిని మూడు రకాలుగా మోసం చేస్తున్నారు. దీనిలో భాగంగా డబ్బు కట్టలో కింద, పైన ఒరిజినల్ నోట్లు పెట్టి మధ్యలో తెల్లకాగితాలు మాత్రమే ఉంచి వాటి అంచులకు కూడా రంగు రాసి బాగా జనం రద్దీ ఉన్న ప్రాంతంలోకి రమ్మని చెప్పి తెరిచి చూసుకోవడానికి కూడా వీల్లేకుండా కట్టకట్టి ఇచ్చేసి వెళ్లిపోతారు. నోట్లు కావాలని వచ్చిన వారికి ఈ నల్లనోటును నీళ్లలో కడిగి ఇలా ఇంటికి వెళ్లి కడుక్కుంటే ఒరిజినల్ నోట్లేనని తెలిపి నల్లకాగితాలు ఇచ్చిమోసం చేస్తారన్నారు. ఇదే తరహాలో ముసునూరు మండలం చిల్లబోయినపల్లికి చెందిన భీమడోలు ప్రకాశం అనే అతనిని దాదాపు రెండు నెలల నుంచి మాయమాటలు చెబుతూ అతని వద్ద నుంచి రూ.6.33 లక్షలు తీసుకుని మోసం చేశారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఎస్సై దర్యాప్తు చేసి వీరిని పట్టుకున్నారని పేర్కొన్నారు. వీరిలో జూపూడి ఏసురత్నంపై ఐదు కేసులు, షేక్ గుంషావలిపై 12 కేసులు, షేక్ నాగుల్‌మీరాపై ఒక కేసు ఉందన్నారు.

వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

కేక్ కట్ చేసిన మేరుగ నాగార్జున



మేరుగ నాగార్జునకు కేకు తినిపిస్తున్న మల్లాది విష్ణు, వెలంపల్లి, తదితరులు

విజయవాడ సిటీ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ ఎస్సీ సెల్ జిల్లా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మేరుగ నాగార్జున కేక్ కట్ చేశారు. పార్టీ విజయవాడ నగరఅధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షుడు మల్లాది విష్ణు, రాష్ట్ర అధికార ప్రతినిధి పైలా సోమినాయుడు, తూర్పు నియోజకవర్గం, పామర్రు నియోజకవర్గం సమన్వయకర్తలు బొప్పన భవకుమార్, కైలే అనీల్‌కుమార్, పార్టీ మహిళా విభాగం నగర అధ్యక్షురాలు పిల్లి కృష్ణవేణి న్యూ ఇయర్ కేక్ కట్ చేసి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడా రమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కాలే పుల్లారావు, నేతలు మధిర ప్రభాకరరావు, తోకల శ్యామ్, నెలకుర్తి రమేష్, బూదాల శ్రీనివాసరావు, తులిమెళ్ల శ్రీనివాసరావు, పెనుమాక రవి, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సమర్పిస్తున్నాం

ప్రతి రోజూ ఒక లక్ష నగదు బహుమతి

మరియు మరెన్నో కన్సులేషన్ బహుమతులు పొందండి

5వ సాక్షి పండుగ సంబరాలు
డిసెంబర్ 23-2017 నుండి జనవరి 06-2018 వరకు

Special Draw Sponsored by R.M. హీరో దశరథ్ హీరో
Hero Pleasure

సోనోవిజన్ విజయవాడ వారి సౌజన్యంతో సాక్షి సమర్పిస్తున్న అతిపెద్ద షాపింగ్ ఫెస్టివల్ పండుగ సంబరాలు మీ కోసం ఐదవ సారి విచ్చేసింది. గత 4 సంవత్సరాలుగాఎంతోమంది లక్షాధికారులు అయ్యారు. అలాగే ఈ సంవత్సరం కూడా షాపింగ్ చేయండి లక్కీడ్రాలోరోజుకు ఒక లక్ష రూపాయల బహుమతి గెలుచుకోండి. అంతేకాక మీరు లక్కీడ్రాలో మరెన్నో బహుమతులు గెలుచుకోవచ్చు. మరింకెందుకు ఆలస్యం ఇంక షాపింగ్ మొదలు పెట్టండి.

మీ కష్టమర్లను లక్షాధికారులను చేయడానికి మళ్ళీ వచ్చింది.

గమనిక: సోనోవిజన్, కళానికేతన్, బిగ్‌సి, కో-స్పాన్సర్స్ మరియు ఈపేజీలో ప్రచురించిన షోరూమ్‌లలో షాపింగ్ చేసి లక్కీ డ్రా కూపన్స్ పొందండి

సాక్షి పండుగ సంబరాలు
8వ రోజు డ్రా విజేతలు
వేదిక: మిత్రా ఆటోఏజెన్సీస్, మొగల్రాజపురం, విజయవాడ.

బహుమతి	కూపన్ నెం.	విజేత పేరు	షోరూం పేరు
బంపర్ బహుమతి	023331	వి. హారిక	ప్రాఫిట్ షూ కంపెనీ
మొదటి కన్సులేషన్	074168	టి. వెంకటేశ్వరరావు	సోనోవిజన్
రెండవ కన్సులేషన్	065426	కె. కీర్తి	మిత్రా ఆటో ఏజెన్సీస్
మూడవ కన్సులేషన్	065423	కె. కీర్తి	మిత్రా ఆటో ఏజెన్సీస్
నాల్గవ కన్సులేషన్	065039	కె. రమ్య	మిత్రా ఆటో ఏజెన్సీస్
ఐదవ కన్సులేషన్	065238	జి. శ్వేత	మిత్రా ఆటో ఏజెన్సీస్

సాక్షి పండుగ సంబరాలు
(ది. 01-01-2018)
9వరోజు డ్రా నేటి సాయంత్రం 4 గంటలకు
వేదిక సోనోవిజన్ ఎనికేపాడు విజయవాడ.

2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఆలయానికి పోటెత్తిన భక్తులు

ముదినేపల్లి రూరల్ : జిల్లాలో ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి భక్తులు ఆదివారం పోటెత్తారు. జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ఆవరణ కిటకిటలాడింది. ఆలయ చైర్మన్‌పరసా విశ్వేశ్వరరావు,పాలకవర్గ సభ్యులు పర్యవేక్షించారు.

నాణెలతో తులాభారం..

మండలంలోని పెదగొన్నూరుకు చెందిన భక్తుడు శ్రవణం రమేష్ నాణెలతో తులాభారం చెల్లించారు. వీటి బరువు 73కిలోలు కాగా విలువ రూ20వేల వరకూ ఉండవచ్చని ఆలయ వర్గాలు అంచనా వేశాయి.

సర్పంచే గ్రామానికి ప్రథమ పోలీస్: సీఐ రవికుమార్

కలిదిండి: పంచాయతీకి ప్రథమ పౌరుడు, ప్రథమ పోలీస్ సర్పంచేనని కైకలూరు సీఐ రవి కుమార్ అన్నారు. ఆదివారం కలిదిండి పోలీస్ స్టేషన్‌లో పలు గ్రామాల సర్పంచులు, రాజకీయ ప్రముఖులను సమావేశ పరిచి జూదాలు, నేరాలు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, గ్రామస్తుల సహకారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తాడినాడ సర్పంచి కొర్ల వెంకటనరసయ్య, పెదలంక సర్పంచి నాగమణి భర్త మాజీ సర్పంచి నడకుదిటి చంద్రశేనుడు, ఎస్‌ఐ సుధాకర్, ట్రైనీ ఎస్‌ఐ హరిప్రసాద్ పాల్గొన్నారు.

‘అమ్మానాన్న’ వృద్ధాశ్రమానికి దాతల వితరణ

ఆటపాక (కైకలూరు): స్థానిక అమ్మానాన్న వృద్ధాశ్రమానికి పలువురు దాతలు నిత్యావసర సరుకులను ఆదివారం అందించారు. రుద్రపాక డీసీ చైర్మన్ పాలచర్ల శ్రీనివాసచౌదరి రూ.8000 విలువ కలిగిన పచారి సరుకులు, బంటుమిల్లికి చెందిన పంచకర్ల శివశంకరరావు 100 కిలోల బియ్యం, ఇదే గ్రామానికి చెందిన డాక్టరు రాయపరెడ్డి వెంకటేశ్వరరావు 25 కిలోల బియ్యాన్ని వితరణగా అందించారు. దాతల సాయానికి వృద్ధాశ్రమ అధ్యక్షుడు పట్టపు నారిబాబు, సెక్రటరీ ఎండీ షమ్మీ కృతజ్ఞతలు తెలిపారు.



2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు

గ్రామాల్లో నూతన సంవత్సర శోభ


కైకలూరులో పులబొకేల వద్ద సందడి

- కిక్కిరిసిన ప్రధాన కూడళ్లు
- రాజకీయ నాయకుల ఇళ్ల వద్ద సందడి
- ఆకట్టుకున్న రంగవల్లులు

కైకలూరు: ఏడాది చివరి రోజు... అందునా ఆదివారం.. ఇక చెప్పక్కరలేదు.. యువత ఆనందానికి అవదల్లేవు. నూతన సంవత్సరానికి స్వాగతం చెబుతూ పాత ఏడాదికి విడ్కోలు పలుకుతూ ఆదివారం కైకలూరులో కొత్త సంవత్సర శోభ కనిపించింది. ప్రధాన కూడళ్ళన్నీ జనాలతో కిటకిటలాడాయి. రంగురంగుల పౌడర్ల విక్రయ దుకాణాలు ఆకట్టుకున్నాయి. ప్రధానంగా పూల దుకాణాల వద్ద ఫ్లవర్ బొకేలు హట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. ఫ్యాన్సీ డ్రస్ షాపులు, పండ్లు, స్వీటు దుకాణాలుల వద్ద రద్దీ ఎక్కువయ్యింది. ఇంటి ముందు యువతులు కొత్త ఏడాదిని ఆహ్వానిస్తూ రంగవల్లీలను తీర్చిదిద్దారు.

భవిష్యం

మేషం: ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

వృషభం: సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.

మిథునం: బంధువుల కలయిక. విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.



కర్కాటకం: శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

కన్య: అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

తుల: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

వృశ్చికం: కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

మకరం: శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

కుంభం: రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

మీనం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



- **సుదర్శనం :** రూ. 300 దర్శనం జనవరి 8 నుంచి 28-02-2018 వరకు అందుబాటులో ఉన్నాయి.
- **వసతి గదులు :** ఫిబ్రవరి 15వ తేదీ తరువాత అందుబాటులో ఉన్నాయి.బుక్కింగ్ చేసుకునే వారు గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకురావలెను.
- **డైరీ :** తిరుమల తిరుపతి దేవస్థానం 2018 డైరీ రూ. 120, క్యాలెండర్ రూ. 90లకు అందుబాటులో కలవు.
- **ఆర్జిత బ్రహ్మోత్సవం :** (ప్రతిరోజు) మధ్యాహ్నం 1.30గంటలకు – రూ. 200 (ఒకరికి)
- **అష్టదళపాద పద్మారాధన :** ప్రతి మంగళవారం ఉదయం 5.30 గంటలకు – రూ. 1250 (ఒకరికి)
- **సుప్రభాతం :** ప్రతిరోజు ఉదయం 2.30 గంటలకు – రూ. 120 (ఒకరికి)
- **ఊంజల సేవ :** ప్రతిరోజు మధ్యాహ్నం 1.00 గంటకు – రూ. 200 (ఒకరికి)
- **వసంతోత్సవం :** ప్రతిరోజు మధ్యాహ్నం 2.30 గంటలకు – రూ. 300 (ఒకరికి)
- **నిజపాదదర్శనం :** ప్రతి శుక్రవారం ఉదయం 5.30 గంటలకు – రూ. 200 (ఒకరికి)
- **విశేషపూజ :** ప్రతి సోమవారం ఉదయం 6.30 గంటలకు – రూ. 600 (ఒకరికి)
- **కల్యాణం :** ప్రతిరోజు మధ్యాహ్నం 12గంటలకు – రూ. 1000 (జంటకు)
- తిరుమలలో వివాహం చేసుకునే వారు ముందుగా టీటీడీ ఈ–దర్శనం కౌంటర్ వద్ద నమోదు చేయించుకోవాలి.
- దర్శనం, గదులను 90 రోజులు ముందు నుంచి జారీ చేస్తారు.
- ఆర్జిత సేవల టిక్కెట్లు 60 రోజుల ముందు నుంచి జారీ చేస్తారు.
- **కౌంటర్ పనిచేయు వేళలు :** ఉదయం 9 నుంచి 1గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి 6గంటల వరకు, ఫోన్ : 220172, ప్రతి మంగళవారం సెలవు

– చిలకలపూడి (మచిలీపట్నం)

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ చాలా ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 6 కంపార్ట్‌మెంట్లు నిండి, క్యూలు వెలుపలకు వచ్చాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

రద్దీ కారణంగా జనవరి రెండో తేదీ వరకు ప్రత్యేక సేవలు రద్దు చేశారు.

తడి, పొడి చెత్తపై అవగాహన

వించిపేట(విజయవాడపశ్చిమం): ప్రతి ఒక్కరూ తడి, పొడి చెత్తపై అవగాహన కలిగి ఉండి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ తెలిపారు. 37వ డివిజన్ ఖాదర్ సెంటర్‌లో ఆదివారం డ్వాక్రా మహిళలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ పరిసరాల శుభ్రతపట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. ఇళ్లలోని చెత్తను తడి, పొడిగా విభజించి రెండు డస్ట్‌బిన్‌లలో భద్రపర్చి పారిశుద్ధ్య సిబ్బంది వచ్చినప్పుడు అందించాలని కోరారు. వీటి వల్ల రీసైక్లింగ్ పద్ధతుల ద్వారా తడి చెత్త నుంచి వర్మీ కంపోస్టు ఎరువులు తయారుచేస్తారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యం మెరుగుదల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. నగరపాలక సంస్థ ప్రజలకు రెండు డస్ట్‌బిన్‌లను ఉచితంగా అందజేస్తుందని చెప్పారు. కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి, శానిటరి ఇన్‌స్పెక్టర్ కె.కృష్ణ, యూసీడీ సీడీవో బేబిషాలిని, సోషల్ వర్కర్ ఆలంకార్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

వీఐపీ డైరీ

- **కైకలూరు :** ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ కై కలూరు మండలం వరహాపట్నంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారు.
- రాష్ట్ర న్యాయ, యువజన సర్వీసులు, క్రీడాశాఖ మంత్రి కొల్లు రవీంద్ర సోమవారం మచిలీపట్నంలో ఉంటారు.
- బందరు పార్లమెంట్ సభ్యులు, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ కొనకళ్ల నారాయణరావు మచిలీపట్నంలో ఉంటారు.
- జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఉంటారు.
- కలెక్టర్ బి. లక్ష్మీకాంతం ఉదయం విజయవాడలో ఉంటారు. మధ్యాహ్నం నుంచి మచిలీపట్నంలో ఉంటారు.
- జాయింట్ కలెక్టర్ కె విజయకృష్ణన్ మచిలీపట్నంలో ఉంటారు.
- జాయింట్ కలెక్టర్–2 పి బాబూరావు, జెడ్పీ సీఈవో కె శ్రీదేవి ఉదయం విజయవాడ, అనంతరం మచిలీపట్నంలో ఉంటారు.

–చిలకలపూడి(మచిలీపట్నం)

దుర్గగుడి సమాచారం



- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం జరుగుతాయి.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన నిర్వహిస్తారు.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్ర హోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీ హోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేస్తారు.

–ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.30	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	08.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ఎయిరిండియా	12.35	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.20	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	:	96, 104, 115
చికెన్ విత్ స్కిన్	:	184
చికెన్ విత్ స్కిన్‌లెస్	:	194

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర -రూ.3.51

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఢిల్లీ, వాయవ్య భారతదేశం, ఉత్తరప్రదేశ్, బిహార్, ఉత్తర మధ్యప్రదేశ్, ఉత్తర జార్ఖండ్, అస్సాంలలో దట్టమైన పొగమంచు ఆవరించి ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. పశ్చిమ హరియాణా, ఉత్తర రాజస్తాన్‌లో చలిగాలులు వీచే అవకాశం ఉంది.

గుంటూరు / విజయవాడ వాతావరణం

గరిష్టం కనిష్టం

[illegible]°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	23.9	06.4
కోల్‌కతా	27.2	15.3
బెంగళూరు	26.8	16.1
ముంబై	31.7	16.3
చెన్నై	30.5	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	33.7/20.9	తాడేపల్లిగూడెం	30.8/19.7
గుంటూరు	32.2/14.2	కర్నూలు	30.8/16.8
ఖమ్మం	31.8/11.0	హైదరాబాద్	30.8/12.0
చిత్తూరు	31.5/18.5	రంగారెడ్డి	30.8/12.0
తిరుపతి	31.5/18.5	కడప	30.7/17.5
విజయవాడ	31.5/18.5	విశాఖపట్నం	30.6/21.8
నెల్లూరు	31.4/22.0	నిజామాబాద్	30.5/13.9
మెదక్	31.2/09.7	ఆదిలాబాద్	30.4/05.7
అనంతపురం	31.1/16.2	కాకినాడ	30.0/19.4
మహబూబ్‌నగర్	31.1/15.0	వరంగల్	29.7/13.5
కరీంనగర్	31.0/12.0	నల్లగొండ	29.1/13.6
ఏలూరు	30.8/19.7	శ్రీకాకుళం	27.9/15.5
రాజమండ్రి	30.8/19.7	విజయనగరం	27.9/15.5

బుల్లితెర


W

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	గుడ్ మార్నింగ్
ఉ.07.30	కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30	న్యూస్ ఫీచర్
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	బతుకు చిత్రం
ఉ.10.30	జనపథం
ఉ.11.30	న్యూస్ ఫీచర్
మ.02.30	డాక్టర్స్ టైమ్
సా.04.30	మార్గం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	ఉర్దూ న్యూస్
సా.06.00	రీజనల్ న్యూస్
రా.07.30	పొలిటికల్ కారిడార్
రా.08.00	ఫోర్త్ ఎస్టేట్
రా.09.00	న్యూస్ 360
రా.09.30	మ్యాగజైన్ స్టోరీ
రా.10.30	స్క్రీన్‌ప్లే

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అమ్మోరు తల్లి
ఉ.09.30 ఉలవచారు బిర్యాని
మ.12.00 గ్యాంగ్ లీడర్
మ.03.00 చెప్పవే చిరుగాలి
రా.09.00 తుఫాన్




మూవీస్ నౌ
ఉ.09.45 మినియన్స్
ఉ.11.30 జురాసిక్ పార్క్
మ.01.30 ద జంగిల్ బుక్
మ.03.20 స్పెక్ట్రే
రా.09.00 ద రెవెనెంట్




హెచ్‌బీవో
ఉ.06.00 ట్రేసర్స్
ఉ.07.27 స్టోర్క్స్
ఉ.10.53 సూసైడ్ స్క్వాడ్
సా.06.59 మీట్ ద ఫాకర్స్
రా.09.00 మ్యాన్ ఆఫ్ స్టీల్



స్టార్ మూవీస్
ఉ.06.32 జూమ్
ఉ.08.13 ద క్రూడ్స్
ఉ.11.36 డాక్టర్ స్ట్రేంజ్
మ.01.46 ఫైండింగ్ డోరీ
రా.09.00 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 ఆనంద్
ఉ.09.00 డాన్
మ.12.00 ఖుషి
సా.06.00 భలే భలే మగాడివోయ్
రా.09.00 మాస్



జీ సినిమా
ఉ.07.30 కొరియర్ బాయ్ కళ్యాణ్
మ.12.02 ఫిర్ హెరా ఫేరీ
మ.03.20 వివాహ్
రా.09.00 బాఘీ
రా.11.49 ఆర్య: ఏక్ దీవానా

ఉపాధి రంగాల్లో శిక్షణకే స్వర్ణభారతి ట్రస్ట్

ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు

ఉంగుటూరు/ఇంద్రకీలాద్రి: గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో శిక్షణ ఇవ్వటానికి స్వర్ణభారత్ ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు చెప్పారు. ఆదివారం విజయవాడ చాప్టర్‌లో వైఎస్ నాయుడు, ఈఎన్‌టీ సర్జన్ గుంటూరు వారి వైద్య బృందం ఆధ్వర్యంలో చెవుడు, మూగ పిల్లలకు ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. అనంతరం వెంకయ్యనాయుడు మాట్లాడుతూ పత్రికలు, ప్రజలు సానుకూల దృకథంతో ఉండాలని సూచించారు. కష్టించే తత్వం ప్రతి ఒక్కరిలో పెరగాలని తెలిపారు. రాజ్యసభలో అర్థవంతమైన చర్చలు నిర్వహించేందుకు పలు మార్పులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. అనంతరం అగ్రీ క్లినిక్స్,అగ్రీ బిజినెస్ సెంటర్ల శిక్షణ కార్యక్రమం ప్రాంభించారు. వృత్తి విద్యలలో శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందించారు. కార్యక్రమంలో రాష్ట్రమంతి కామినేని శ్రీనివాసు, ఎంపీ కె.నారాయణరావు, విజయవాడ ఛాప్టర్ అధ్యక్షులు ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు.



శిబిరం ప్రారంభిస్తున్న వెంకయ్యనాయుడు

ఢిల్లీలో అమ్మవారి ఆలయానికి స్థలం కేటాయించాలి...

దేశ రాజధాని ఢిల్లీలో దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల ఆలయ నిర్మాణానికి స్థల కేటాయింపు విషయంలో చొరవ తీసుకోవాలని ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడిని దుర్గగుడి ఈవో సూర్యకుమారి, చైర్మన్ గౌరంగబాబు కోరారు. ఆదివారం నగరానికి విచ్చేసిన ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడిని దుర్గగుడి ఈవో, చైర్మన్, పాలక మండలి సభ్యులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. దేశ రాజధానిలో అమ్మవారి ఆలయ నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నామని, అవసరమైన స్థలాన్ని కేంద్ర ప్రభుత్వం కేటాయించేలా కృషి చేయాలని కోరారు. అనంతరం అమ్మవారి శేషవస్త్రాలు , ప్రసాదాలు అందించారు.

అది అక్షరాల పాలసంద్రం. దానిని మథిస్తే విజ్ఞానామృతం వెలికివస్తూ నే ఉంటుంది. మనసును మథించి, పుస్తక భాండాగారాన్ని శోధించి, అక్షరాల దారానికి వాక్యాల మాలకట్టి ఆ దండను మీ మెడలో వేసే అపురూప పుస్తక మస్తిష్క వేదిక అది. ఈ సరికొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టే ప్రతి ఒక్కరూ విజ్ఞాన ఘనులై, అభిమానధనులై తిరుగుముఖం పడుతూనే ఉంటారు. 11 రోజుల పాటు విజయవాడవాసులకు విజ్ఞానాన్ని పంచేందుకు 29వ పుస్తక మహోత్సవం సోమవారం నుంచి ప్రారంభంకానుంది. ఇందుకు స్వరాజ్య మైదానం సంసిద్ధమైంది.


పుస్తక మహోత్సవ ప్రాంగణంలో సిద్ధమవుతున్న స్టాళ్లు

పుస్తకాల పండగొచ్చిందోచ్

వన్‌టౌన్(విజయవాడ పశ్చిమ): విజయవాడలో 'పుస్తక సంబరాలు' పేరుతో పుస్తకాల కొలువు ప్రారంభంకానుంది. 28 ఏళ్లుగా విజయవంతంగా నిర్వహిస్తున్న విజయవాడ పుస్తక మహోత్సవం ఈ ఏడాది కొత్త హంగులతో కొలువుదీరనుంది. విజయవాడలోని స్వరాజ్యమైదానాన్ని గతంలో ఆంక్షలు విధించి అనుమతించిన పాలకులు అనేక వర్గాల నుంచి వచ్చిన విమర్శలతో తేరుకుని, ఈ ఉత్సవాల నిర్వహణకు రూ.50లక్షల ఆర్థిక సాయాన్ని కూడా అందించింది.

కోల్‌కతా బుక్ ఫెయిర్ తర్వాత..

విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ, రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖతో పాటు ఎన్టీఆర్ ట్రస్ట్ కూడా గత ఏడాది పుస్తక మహోత్సవంలో భాగమైంది. అవసరమైన అన్ని ఏర్పాట్లను నిర్వాహకులు పూర్తిచేశారు. మనదేశంలో కోల్‌కతా బుక్ ఫెయిర్ తరువాత అతిపెద్ద పుస్తకాల పండుగల్లో ఇది ఒకటి.

త్వరలో అన్ని పట్టణాల్లో..

ఈ ఏడాది పుస్తక మహోత్సవం ఏర్పాట్ల గురించి సంస్థ అధ్యక్షుడు వెంకటనారాయణ, కార్యదర్శి లక్ష్మయ్య, ఎన్టీఆర్ ట్రస్ట్ సీఈవో విష్ణు తదితరులు వివరించారు. 'పుస్తక సంబరాలు' పేరుతో రాష్ట్రమంతా అన్ని జిల్లాల్లోనూ పుస్తక మహోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. అలాగే, పట్టణాల్లోనూ చిన్న చిన్న పుస్తక మహోత్సవాలు ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు వివరించారు.


విద్యుత్ కాంతుల నడుమ స్వరాజ్యమైదానం

ప్రభుత్వ శాఖల స్టాల్స్ ఏర్పాటు

ఈ ఏడాది పుస్తక మహోత్సవంలో మొత్తం 300 స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారు. అందులో ఈ ఏడాది బ్రాహ్మణ్ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్, యువజన సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖతో పాటు ఆకాశవాణి తదితర సంస్థల స్టాల్స్ ఏర్పాటుచేశారు. నేషనల్ బుక్ ట్రస్ట్, మిసిమి, ఆక్స్‌ఫర్డ్, మంచిపుస్తకం, ఆక్స్‌ఫర్డ్, ఎమెస్కో, పల్లవి, పెద్దబాలశిక్ష, సాహిత్య అకాడమీ, జేపీ పబ్లిషర్స్, విక్టరీ, కన్నా పబ్లిషర్స్, కల్యాణి పబ్లిషర్స్, రోహిణి పబ్లిషర్స్, సాహితీ ప్రచురణలు, వాసన్ బుక్స్, నవరత్న పబ్లిషర్స్, నవనీత్, పీయర్‌సన్, న్యూ సెంట్రల్ బుక్ సెంటర్, మెడికల్ బుక్ సంస్థలు, అలకనంద ప్రచురణలు, విక్రమ్ పబ్లిషర్స్, వీజీఎస్ తదితర సంస్థలు పాల్గొంటున్నాయి. అలాగే, తెలుగు అకాడమీ, ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం వంటి సంస్థలు కూడా స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నాయి.

విద్యార్థులకు పోటీలు

ఒకటో తరగతి నుంచి కళాశాల స్థాయి వరకూ విద్యార్థులకు ఇక్కడి అబ్దుల్ కలామ్ ప్రతిభా వేదికపై పోటీలు నిర్వహిస్తారు.

పుస్తక మహోత్సవంలో నేడు

- ఉదయం 11 గంటలకు రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభమవుతుంది.
- ఉదయం 11.10 గంటలకు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రారంభ సభ జరుగుతుంది.
- సాయంత్రం 6 గంటలకు యూఎన్ యోగి సంస్మరణ సభ సీవీ సాహిత్య వేదికపై జరుగుతుంది.
- రాత్రి 7 గంటలకు 'నన్ను ప్రభావితం చేసిన పుస్తకం' సదస్సు సీవీ సాహిత్యవేదికపై జరుగుతుంది.

'నన్ను ప్రభావితం చేసిన పుస్తకం'పై నేడు సదస్సు

అధ్యక్షత వహించనున్న 'సాక్షి' ఈడీ కె.రామచంద్రమూర్తి

వన్‌టౌన్ (విజయవాడపశ్చిమ): పుస్తక మహోత్సవంలో తొలిరోజు సోమవారం సాయంత్రం 7 గంటలకు 'నన్ను ప్రభావితం చేసిన పుస్తకం' సదస్సు జరుగుతుంది. 'సాక్షి' దినపత్రిక ఎడిటోరియల్ డైరెక్టర్ కె.రామచంద్రమూర్తి అధ్యక్షత వహిస్తారు. విశప్ప బాలసుబ్రహ్మణ్యం కీలకోపన్యాసం చేస్తారు. వైఎస్సార్ సీపీ కీలక నేత, శాసనమండలి ప్రతిపక్ష నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, సీపీఐ జాతీయ నేత కె.నారాయణ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్, బీజేపీ నేత లక్ష్మీపతిరాజు, నవ్యాంధ్ర పార్టీ నేత కత్తి పద్మారావు తదితరులు తమను ప్రభావితం చేసిన పుస్తకాల గురించి పాఠకులతో పంచుకుంటారు.

సాహితీ అంశాలపై సదస్సులు

గత ఏడాది ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారంతో విజయవాడ పుస్తక మహోత్సవంలో ఆరు సమకాలీన అంశాలపై ప్రఖ్యాత నిపుణులతో సదస్సులు నిర్వహించారు. ఈ ఏడాది మాత్రం పలు సాహితీ అంశాలపై సదస్సులు ఏర్పాటుచేసి ప్రముఖులను ఆహ్వానించారు. ఈ సదస్సులు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకూ కొనసాగుతాయి. తొలిరోజు ఏడు గంటలకు జరుగుతుంది.

- ✔ ఒకటో తేదీ సోమవారం 'నన్ను ప్రభావితం చేసిన పుస్తకం' అంశంపై జరిగే సదస్సుకు 'సాక్షి' దినపత్రిక ఎడిటోరియల్ డైరెక్టర్ కె.రామచంద్రమూర్తి అధ్యక్షత వహిస్తారు. – రెండో తేదీన 'తెలుగు భాష–వికాసం' అంశంపై సదస్సు జరుగుతుంది. దీనికి ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ హాజరవుతారు.
- ✔ మూడో తేదీన 'సాహితీ సృజనలో స్త్రీలు' అంశంపై జరిగే సదస్సుకు ప్రఖ్యాత రచయిత్రి ఓల్గా కీలకోపన్యాసం చేస్తారు.
- ✔ నాల్గో తేదీన పుస్తక ప్రియుల పాదయాత్ర
- ✔ ఐదున 'కథ' అంశంపై జరిగే సదస్సుకు రచయిత మధురాంతకం నరేంద్ర కీలకోపన్యాసకులుగా, ప్రముఖ సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ గౌరవ అతిథిగా హాజరవుతారు.
- ✔ ఆరో తేదీన 'నవ్వుల పందిరి' ప్రత్యేక కార్యక్రమం జరుగుతుంది.
- ✔ ఏడో తేదీన 'నవల – విమర్శ' అంశంపై జరిగే సదస్సుకు ప్రముఖ పాత్రికేయులు తెలకపల్లి రవి కీలకోపన్యాసకులుగా, ప్రముఖ విమర్శకులు కడియాల రామమోహనరాయ్ గౌరవ అతిథిగా హాజరవుతారు.
- ✔ ఎనిమిదిన 'తెలుగు సాహిత్యంలో యువస్వరాలు' పేరుతో జరిగే సాహితీ కార్యక్రమానికి పలువురు ప్రముఖ యువ కవులు హాజరవుతారు. అదేరోజు సాయంత్రం 7 గంటలకు సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం జరుగుతుంది.
- ✔ తొమ్మిదిన 'కవిత్వం' అంశంపై జరిగే సదస్సుకు డాక్టర్ పాపినేని శివశంకర్ కీలకోపన్యాసకులుగా, ప్రఖ్యాత సాహితీవేత్త దేవిప్రియ గౌరవ అతిథిగా హాజరవుతారు.
- ✔ పదో తేదీన 'తెలుగువారికే ప్రత్యేకమైన ప్రక్రియలు' పేరుతో జరిగే సదస్సుకు సాహితీవేత్త గుమ్మా సాంబశివరావు, ప్రముఖ రంగస్థల నటుడు గుమ్మడి గోపాలకృష్ణ అతిథులుగా హాజరవుతారు.

పర్యావరణ పరిరక్షణకు సైకిల్ యాత్ర

గన్నవరం: పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా ప్రతిఒక్కరూ గుర్తించాలని స్పెషల్ పోలీస్ ఫోర్స్ డీజీ మాదిరెడ్డి ప్రతాప్ పిలుపునిచ్చారు. 'పర్యావరణ పరిరక్షణ–అందరికీ సంపూర్ణ ఆరోగ్యం' అనే నినాదంతో ఎస్పీఎఫ్ దళం చేపట్టిన శ్రీకాకుళం–అనంతరపురం సైకిల్ యాత్ర ఆదివారం గన్నవరం విమానాశ్రయానికి చేరింది. ఎయిర్‌పోర్టు ఎస్పీఎఫ్ డీఎస్పీ వీఆర్ కుందేటి, సీఐలు సత్యనారాయణ, ఎస్ఐలు యశ్వంత్‌కుమార్, ఎస్. ఈశ్వరరావు, ఆర్.చంద్రశేఖర్, పీఏ రామస్వామి, ఆర్.శివశంకర్ స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్‌పోర్టు పార్కు ప్రాంగణంలో పర్యావరణంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ నానాటికీ పెరుగుతున్న వాతావరణ కాలుష్యం మానవళి మనుగడకు ప్రమాదకరంగా మారిందన్నారు. దీని నుంచి భావితరాలను కాపాడేందుకు మొక్కలు నాటడమే ప్రధాన పరిష్కారమని చెప్పారు. దీనికోసం శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకూ సుమారు 150 మంది అధికారులు, సిబ్బందితో కలిసి 1,158 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. అల్పాహారం అనంతరం యాత్ర విజయవాడ వైపు వెళ్లింది. ఈ యాత్రలో డీఐజీ సి.ఏసురత్నం, కమాండెంట్ కేఎన్ రావు, డీఎస్పీలు సత్యం, ఆశీర్వాదం, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


సైకిల్ యాత్రలో పాల్గొన్న పోలీస్ అధికారులు

2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు

సాక్షి Smart Economic Display Advertisement Feature 2018

కమలేష్ చంద్ర కమిటీ

సిఫార్సుల అమలుచేయాలని వినతి



ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు మెమోరాండం అందజేస్తున్న గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ సభ్యులు

పామర్రు: ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్(జడీఎస్) యూనియన్ సమస్యలపై కేంద్రం ఏర్పాటు చేసిన కమలేష్ కమిటీ సిఫార్సులను సత్వరమే అమలు పరిచేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ విజయవాడలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడుకు వినతిపత్రం ఇచ్చామని యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కాకర్ల దుర్గాప్రసాద్ తెలిపారు. ఉప రాష్ట్రపతి స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. గ్రామీణ తపాలా ఉద్యోగులు రాష్ట్రంలో 2,170 మంది ఉన్నామని, సంక్రాంతి కానుకగా నూతన వేతనాలు, బకాయిలు చెల్లించేలా సహకరించాలని ఉప రాష్ట్రపతిని కోరామన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు దోమా రఘుబాబు, ఆల్ ఇండియా పోస్టల్‌గ్రూపు సీ జనరల్ సెక్రటరీ ఎస్‌కె.లాలావజీర్, జీడీఎస్‌ల పీ 4 యూనియన్ ప్రతినిధులు తోట రమేష్, ఎం సుమన్‌కుమార్, జీడీఎస్ యూత్ లీడర్ సీహెచ్‌నాగేంద్రబాబు తదితరులు ఉపరాష్ట్రపతిని కలిశారు.



నవ సంకల్పం

Praja Sankalpa Yaatra

నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.



కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.



సంఘు మిత్రల సమస్యలు వింటూ..



అన్నయ్య దీవెన : చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తున్న జగనన్న

కొండంత ఆసరా..



అవ్వా.. మీ వెంటే ఉంటా..

జ'గ'నానందం



జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు

చిట్టి తల్లికి నామకరణం



చిన్నారికి విజయమ్మ అని నామక
వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి

కొండంత ఓదార్పు



పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

పెద్ద దిక్కు నువ్వే



అవ్వ సమస్యను ఆలకిస్తూ..

సంతోషాల సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ

అన్న దీవెన



చిన్నారికి నామకరణం చేసి..
చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..









ఆరోగ్యంపై ఆరా



కన్నీళ్లు తుడుస్తూ..

భవిష్యత్‌కు భరోసా



రాజన్న బిడ్డను చూసి ఆనందం

ఆప్యాయతకు అండ



కష్టాలు వింటూ ..

విరిసి..మురిసి



పూల బాటలో పాదయాత్ర



...రణం చేస్తున్న



అన్నయ్యతో చెల్లెమ్మలు



నిఘా నీడ : డ్రోన్ కెమెరాలతో పరిశీలన



మహా నివాళి: వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి



ఓటేయలేదని..



'అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు' అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు. – చిత్తూరు అర్బన్

'పట్టు'తప్పుతున్నాం!



'పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టు గూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..' అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్ల బైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు. – చిత్తూరు అర్బన్

ప్రశ్నిస్తే అరెస్టులు



'అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్కూడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా' అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. – చిత్తూరు అర్బన్

బాబు మోసం



'డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం' అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు. – తంబళ్లపల్లె



Education

■ PH.D. Thesis and Synopsis Writing, Publication of Articles at an International Journals- Direct Contact from University Guides (All Subjects) Cont. 9603152673 [B-595826]

ANIMATION

■ కంప్యూటర్ బేసిక్స్, DTP 3వేలు, గ్రాఫిక్ డిజైనింగ్-8వేలు, వెబ్ డిజైనింగ్-15వేలు, VFX-90వేలు, ఇంటర్ CGA, B.Sc, విజువల్ కమ్యూనికేషన్. సంప్ర॥ VJA. ✆ 88858 44599. [B-595827]

MATHS TUITIONS

■ Inter : Maths (Jr & Sr) IPE - 45 days గత 10సం॥లుగా 150/150 సాధిస్తున్న సంస్థ 10th Class - All subjects, భవానిపురం, H.B.కాలని, పోలీస్‌స్టేషన్‌రోడ్,VJA-12,Venkat✆89778 89984 [B-0219]

SPOKEN ENGLISH

■ ఫీజు వాపసు : 2 నెలల్లో ఇంగ్లీష్‌లో మాట్లాడలేకపోతే. శ్రీ శ్రీనివాస స్పోకెన్ ఇంగ్లీష్ / హిందీ. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ వ్రాయడం, చదవడం హోమ్ ట్యూషన్స్ ✆ 81214 45445 [B-173]

Real Estate

■ స్టార్ రియల్ ఎస్టేట్: పరిటాల, నందిగామ, హాయ్ ల్యాండ్ వెనుక మరియు రాజధాని ఏరియాలలో ప్లాట్స్ అమ్మకమునకు కలవు. సంప్రదించండి. వి. సుబ్రహ్మణ్యం. ✆ 9395552099, 9703074055. [B-595838]

■ మూలపాడునందు గేటెడ్ కమ్యూనిటీలో 2BR, 3BR, 4BR చ॥అ॥ Rs. 1600-2000 లోన్ సౌకర్యం కలదు. ✆ 99664 44458 / 86888 98777 [B-003]

FLAT FOR SALE

■ 37 లక్షలకే 2 BHK ఫ్లాట్స్ టైమ్ హాస్పిటల్ ఎదురు బందరు రోడ్డుకి దగ్గరగా 100% వాస్తు, లిఫ్ట్, కారు పార్కింగ్, VMC అప్రూవ్డ్‌తో E/W Face ఫ్లాట్స్ అమ్మకం. ✆ 8121407585. [B-0926925]

■ VJA, సింగ్‌నగర్, ఫ్లై ఓవర్ ప్రక్కన పెట్రోలు బంకు వెనుకవైపు 2&3 B/R ఫ్లాట్స్ POP సీలింగ్, ఉడ్‌వర్క్, లిఫ్ట్, జనరేటర్, లోను సౌకర్యంతో అమ్మకం. ✆ 77027 03975, 90143 53734 [B-825]

■ అమరావతి నగర పరిధిలో ఇండివిడ్యువల్ హౌస్ 26 లక్షలు మాత్రమే. ఇళ్ళ మధ్యలో. న్యూ ఇయర్ ఆఫర్ ! 10 సెంట్లు శ్రీగంధం, మలబారు వేప మొక్కలతో భూమి ఉచితం. ఈ అవకాశం 3 రోజుల వరకే ✆ 89197 42927, 88859 18999 [B-819]

■ విజయవాడ, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. దూరంలో 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర ✆ 96403 08635 [B-718]

HOUSE FOR SALE

■ 41 లక్షలకే ఇండివిడ్యువల్ & Duplex హౌస్‌లు బందరు రోడ్డుకి సమీపంలో 100 అ॥ల రోడ్‌ఫేస్ రైల్వేస్టేషన్‌కి 4 కి.మీ. & ఎయిర్‌పోర్టుకి 8 కి.మీ. దూరంలో 80%లోను MP డెవలపర్స్ ✆ 98481 34126 [B-828]

■ పోరంకి, సాలిపేట, పెనమలూరు సెంటర్‌లో జి+3 భవనం ఏ ఫ్లోర్‌కి ఆ ఫ్లోర్‌గా గానీ, మొత్తంగా గానీ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ 90591 25572. [B-595834]

PLOT FOR SALE

■ మధ్యతరగతివారు అధిక ఆదాయం సంపాదించే అవకాశం. తక్కువపెట్టుబడి, ఎక్కువ భూమి. 22 సెంట్లు, 100 ఎర్ర చందనం చెట్లు (పట్టాదారు పాస్‌బుక్‌తో) స్పాట్ రిజి॥ 8వ సం॥ నుండి ఆదాయం 15గ్రా. గోల్డ్ ఫ్రీ.✆ 88018 03689 [B-0215]

■ రాజధానికి అతి దగ్గర్లో ఇళ్ళుకు అనుకుని తక్కువ ధరలో ఓపెన్ ప్లాట్లు కలవు. మార్కెటింగ్ మిత్రులు & లేడీ టెలికాలర్స్ కావలెను. సంప్ర: ✆ 99489 78493. [B-0926677]

■ 4లక్షలకే 100చ.గ.ల ఇళ్ళ స్థలాలు, పెనుగంచిప్రోలు తిరుపతమ్మతల్లి గుడికి, ఇళ్ళకు, బ్యాంకులకు అతి దగ్గరలో ఫార్మా సిటికి 7కి.మీ హైవే కారిడార్‌కి 5కి.మీ దూరంలో స్పాట్ రిజిస్ట్రేషన్‌తో. 9491357465 [G-676393]

■ కంచికచర్ల దగ్గర, గోకరాజుపల్లి గ్రామం, SVR వెంచర్‌లో ప్లాట్ నెం. 66, వెస్ట్ ఫేస్, 200 చ॥గ॥ (40'x45') కొలతలు గల స్థలం చ॥గ॥ రూ. 1,500/- ఫిక్స్‌డ్‌రేటు. సంప్ర :✆ 94414 14737 [B-811]

■ విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్ రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు, చ॥గ॥ రూ. 4900/-, 7900/- మీ సొంతం. ✆ 96031 45395 [B-716]

■ నూతన రాజధాని, కంచికచర్ల దగ్గరలో NH-9, బి.టి. రోడ్ ప్రక్కన, AP CRDA No. 74/2016 అప్రూవల్ ప్లాట్స్, చ॥గ॥ రూ. 1900/-, 2900/-,4500/-,6500. ✆ 95051 83218 [B-714]

LEASE / RENT

■ పెనమలూరు సెంటర్‌లో 3200Sft గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ స్పేస్ బ్యాంకులకు ఆఫీసులకు, సూపర్‌మార్కెట్, షోరూమ్స్ కొరకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ ✆ 8897432222. [B-595777]

TO-LET COMMERCIAL

■ VJA గవర్నర్‌పేట, కాంగ్రెస్ ఆఫీసురోడ్డులో మారుతీ స్పేర్‌పార్ట్స్ షాపుపైన 1350 చ॥అ॥ (సెకండ్ ఫ్లోర్) లిఫ్ట్. సెల్లార్ పార్కింగ్‌తో ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 98481 59454 [B-861]

WANTED LANDS

■ స్థలములు కావలెను. Wanted Lands సంప్ర॥ 7060155247, 8449459755 [G-607]

Services

GOLD FINANCE



■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

■ Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

■ బంగారం బ్యాంకులలో & ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న వస్తువులను విడిపించి కొనబడును. సంప్రదించండి. ✆ 99487 05090, 9160555654. [B-699561]

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. సంప్రదించండి. ✆ 99595 93220 [B-822]

ASTROLOGY



■ శ్రీ లక్ష్మి గణపతి జ్యోతిష్యాలయము. డి.నెం: 5-21-71/2. 2/12, బ్రాడీపేట, గుంటూరు. 93943 09638, 93900 25758 [G-676592]

HEALTH CARE



■ మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడానికి/ తగ్గడానికి, జాయింట్ పెయిన్స్‌కు, షుగర్‌కు. విజయవాడ : శ్రీశరణం లాడ్జి, పాత బస్టాండ్ ఎదురుగా, బందర్ రోడ్, ప్రతీ నెల 2, 16 తేదీల్లో మందులు. [V- 629]

WEIGHT LOSS

■ 5వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు,తొడలు,పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7386383627.

MOSQUITO SCREENS

■ దోమలు ఉన్నాయా? ఇంపోర్టెడ్ మస్కిటో డోర్స్ సిస్టమ్స్, జర్మన్ బ్రాండ్ క్యాఫ్ చిమ్నీస్ & హబ్స్, కిచెన్ ఎస్సెస్సరీస్. స్మార్ట్ కిచెన్ 'n' ఇంటీరియర్స్ M.G. రోడ్, ✆ 90630 10101 [B-815]

FUNCTION HALL



■ Hotel Kosala వివాహాది మరియు ఓణీల ఫంక్షన్స్, బర్త్‌డే ఫంక్షన్స్, కార్పొరేట్ మీటింగ్స్ కొరకు అన్ని సౌకర్యాలతో కలవు. ఏలూరురోడ్, VJA ✆ 88855 32877, 88855 32844 [B-595828]

Wanted

■ ప్రముఖ బ్యూటీ పార్లర్‌లో వర్క్ చేయుటకు లేడీస్ & జెంట్స్, బ్యూటీషియన్స్ & థెరపిస్ట్‌లు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ ✆ 9014 771 771. [B-595836]

■ గ్రామీణప్రాంతములోనివసించే యువతీ/యువకులకు ఉపాధితోకూడిన శిక్షణ తరగతులు ప్రారంభమైనవి.భోజనం&హాస్టల్‌వసతిఉచితంEdujobs academy pvt. ltd 9493920917, 7989581807 [G-676390]

■ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్‌లు మరియు మండలాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. స్త్రీలకు ప్రాధాన్యం కలదు. సం : 9299993589, 9247718347 [B-579400]

■ అకౌంటెంట్లు, డిటిపి ఆపరేటర్లు కావలెను. అనుభవంగల లేడీ అకౌంటెంట్లు, డిటిపి ఆపరేటర్లు కావలెను. మాంటిస్సోరి కాలేజి, Opp: ఆల్ ఇండియా రేడియోస్టేషన్, బందరు రోడ్డు, విజయవాడ [B-0926681]

■ విజయవాడలో ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్ లేడీస్ కావలెను. ✆ 9491964786, 8297812999, 9985609090. [B-595829]

■ Work From Home. are you Looking for part time Jobs? Contact: 9866455718, 9985336827. [B-595825]

■ ఉచిత కంప్యూటర్ శిక్షణ. ట్రైనర్లు, ఆఫీస్ అసిస్టెంట్‌లు కావలెను. సంప్ర॥ జె.సి. భవన్, పటమట, రైతుబజారు రోడ్డు, విజయవాడ. ✆ 9393222345. [B-595822]

■ MVR అసోసియేట్స్‌లో సర్వే చేయుటకు ఫీల్డ్ స్టాఫ్ కావలెను. (స్త్రీ/పు) అర్హత: 10th to PG. సంప్రదించండి. ✆ 0866-6626888, 9494040535. [B-595803]

■ GNM కంపెనీ నందు పార్ట్/ఫుల్‌టైమ్ అందరికీ అద్భుత అవకాశం. ఫ్రెషర్స్, స్టూడెంట్స్, రిటైర్డ్, ఎంప్లాయీస్, హౌస్‌వైఫ్స్. వ.20-60 ✆ 96762 82550, 94916 88191 [B-2421]

■ మీరు 10th, Inter, ITI, Diploma, Degree చదివి, నిరుద్యోగులుగా ఉన్నారా ఐతే మాకు మిస్డ్‌కాల్ ఇవ్వండి. ✆ : 9160244483 / 9160844483, వయస్సు: 18-25 [B-859948]

■ మీ జిల్లాల్లోని ప్ర॥ ప్రై॥ LTD కం॥లకు సూ॥వైజర్స్, ప్యాకర్స్, ITI ఆల్‌ట్రేడ్స్ ఇన్‌చార్జెస్, ఆపరేటర్స్ కావలెను. జీతం : 13,500/- ఆపైన + O.T కలదు. బో॥ 2 వేలు. రూం+భో॥ ఫ్రీ. Ph : 96760 28517. [V- 301]

■ కంప్యూటర్ టైపింగ్ వర్క్ M.S.Word లో టైప్ చేయాలి నెలకు అత్యధిక సంపాదన. మీ వద్ద కంప్యూటర్ ఉంటే చాలు srsbpokp@gmail.com ఫోన్: 7416729856. [H-695188]

■ రిపోర్టర్లు కావలెను. సింహాసనం న్యూస్ పేపర్ కొరకు అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను. సంప్ర॥ 9705418019. [H-695428]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి దినపత్రికలో ప్రకటనలకై మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి

విజయవాడ,1 టౌన్ - 9505507331	ఉయ్యూరు - 9010577706	నందిగామ - 9010223734
భవానీపురం - 9010210386	చల్లపల్లి - 9912220545	జగ్గయ్యపేట - 9912220547
2 టౌన్ - 9010201611	గుడివాడ - 9951602865	మచిలీపట్నం - 9912220347
మొగల్రాజపురం - 9010131135	నూజివీడు - 9912220544	మచిలీపట్నం - 9912220543
బందరు రోడ్డు - 9010357744	గన్నవరం - 9010210382	కైకలూరు - 9951602985
పటమట - 9505507329	మైలవరం - 9912220546	తిరువూరు - 9951602938

పద్మ ఆర్కేడ్ బిల్డింగ్, మలబార్ గోల్డ్ ఎదురు రోడ్డు, హోటల్ గరుడ రోడ్, లబ్బీపేట, విజయవాడ.

15 లక్షల ఎకరాలతో భూ బ్యాంకు ఏర్పాటు

- వంద ఎకరాలు అవసరమున్న చోట వెయ్యి గుంజుకుంటున్నారు
- భూ పరిరక్షణకమిటీ సభ్యులు

(తాడేపల్లి రూరల్) : సీఎంచంద్రబాబునాయుడుకు భూదాహం పట్టిందని, రాష్ట్రంలో 15 లక్షల ఎకరాలతో భూబ్యాంకు ఏర్పాటుచేసి, విదేశీ కంపెనీలకు, కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి చూస్తున్నారని ఆంధ్రప్రదేశ్ భూపరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం రాజధాని అమరావతి సీడ్ క్యాపిటల్‌లోని గ్రామాల్లో భూసేకరణకు ప్రభుత్వం ఇచ్చిన ప్రకటనకు వ్యతిరేకంగా ఉండవల్లిలో జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. వంద ఎకరాలు అవసరం ఉన్న చోట వెయ్యి ఎకరాల భూమిని రైతుల నుండి గుంజుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని వెంకటేశ్వర్లు విమర్శించారు. రాజధాని నిర్మాణానికి 5వేల ఎకరాలు సరిపోతుందని తెలిపారు. పూలింగ్ పేరు చెప్పి 35వేల ఎకరాలు సమీకరణ చేశారని, ప్రభుత్వానికి, అటవీ భూములకు సంబంధించి మరో 60వేల ఎకరాలు తీసుకోవడానికి రంగం సిద్ధం చేశారని తెలిపారు.

1.60 లక్షల ఎకరాల భూమిని కాజేశారు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్కే

రాష్ట్రంలో 1.60 లక్షల ఎకరాలు భూమి కాజేసి, కంపెనీలకు కట్టబెట్టి రాబోయే ఎన్నిల్లో అధికారంలోకి రావడానికి ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి విమర్శించారు. లాండ్ పూలింగ్‌కు వ్యతిరేకంగా వైఎస్‌ఆర్‌సీపీ, వామపక్షాలు గళమెత్తి ప్రజల తరపున పోరాడుతున్నా ఈ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని అన్నారు. సీఆర్‌డీఏ చట్టంలో పొందుపరిచిన అంశాలను కూడా ప్రభుత్వమే ఉల్లంఘిస్తుందని అన్నారు. 15 రోజుల్లో అభ్యంతరాలు చెప్పమని చట్టంలో పేర్కొన్న ప్రభుత్వం, ఇంతవరకు అభ్యంతరాలు ఎందుకు స్వీకరించలేదని ప్రశ్నించారు. భూములు ఇచ్చిన రైతులకు ప్లాట్లు ఎక్కడిస్తారో... రిజిస్ట్రేషన్ ఎప్పుడు చేస్తారో... చెప్పాలని డిమాండ్ చేశారు. రాజధానిలో వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, వృత్తిదారుల గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. గ్రామకంఠాల సంగతి కూడా ఇంతవరకు తేల్చలేదని తెలిపారు. ఎస్‌ఆర్‌యం వంటి ప్రైవేటు వ్యక్తులకు రైతుల భూములను కారుచౌకగా కట్టబెడుతున్నారని తెలియచేశారు.

డిజైన్ల కోసం తిరుగుతున్నారు



సీహెచ్.బాబూరావు

మూడేళ్ల నుంచి డిజైన్ల కోసం ప్రపంచమంతా తిరుగుతున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యు డు,క్రిడా కన్వీనర్ సీహెచ్. బాబూరావు అన్నారు. ఇందుకోసం ప్రజలు డబ్బులు వేలకోట్లు దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. రైతుల నుంచి సేకరించిన భూముల్లో 1,690 ఎకరాలు సింగపూర్ కంపెనీలకు అప్పగించింది వాస్తవం కాదా చెప్పాలని అన్నారు. ఉండవల్లి, పెనుమాక, భూములు ఏ కార్పొరేట్ శక్తులకు ఇస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతులు, కూలీల నోట్లో మట్టికొట్టే చర్యలకు తాము వ్యతిరేకమని వెల్లడించారు.

పచ్చ చొక్కలకు దోచిపేట్టే పథకం



పూల పెద్దిరెడ్డి

రాజధానిలో రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలను భయభ్రాంతులను చేసి పచ్చచొక్కాల కార్యకర్తలకు దోచిపెట్టే పథకం అమలుచేస్తున్నారని మరో భూపరిరక్షణకమిటీ కన్వీనర్ పూల పెద్దిరెడ్డి విమర్శించారు. భూమిపై ఉన్న రైతులకు, కౌలురైతులకు పట్టాలు, భూమి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రస్తుతం పెద్దోళ్ళకు భూములు కట్టబెట్టే పనిలో ఉందని అన్నారు. మానసిక క్షోభకు రైతులను గురిచేస్తున్న ఈ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. ఈ సభలో ఏపీ రైతు సంఘం నాయకులు పి.నరసింహారావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నేత టి.రామకృష్ణా రెడ్డి, రైతు సంఘం జిల్లా నాయకులు జొన్నా శివశంకరరావు, సీపీఎం రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి ఎం.రవి, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, ప్రముఖ న్యాయవాది నిర్మలత, వివిధ పార్టీల నాయకులు బుర్రముక్కు వేణుగోపాలసోమిరెడ్డి, పి.కృష్ణమూర్తి, దంటు బాలాజీరెడ్డి, ఎం.దామేశ్వర రెడ్డి, కాట్రగడ్డ శివరామకృష్ణయ్య రైతులు హాజరయ్యారు.

‘కృష్ణా’ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

- జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం
- జనవరిలో పెలికాన్ పారడైజ్ ఫెస్టివల్
- ఫిబ్రవరిలో బుద్ధం శరణం గచ్ఛామీ
- జిల్లాలో లక్ష మందికి ఇళ్ల స్థలాలు



విజయవాడ : నూతన సంవత్సరానికి సంబంధించి జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేసేందుకు సమాయత్తమైనట్లు జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. ఆదివారం ఆయన విజయవాడ క్యాంపు కార్యాలయంలో 2017కు వీడ్కోలు పలుకుతూ, 2018కి స్వాగతం చెబుతూ విలేకరుల సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 28న పెలికాన్ పారడైజ్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 5, 6, 7 తేదీల్లో బుద్ధం, శరణం గచ్ఛామీ కార్యక్రమం 2 వేల మంది బౌద్ధ బిక్షువులతో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమానికి బౌద్ధగురువు దలైలామా వచ్చే అవకాశాలున్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా టూరిజం, రోడ్లు, ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పున్నమి ఘాట్ నుంచి పవిత్ర సంగమం వరకు సైకిల్ ట్రాక్‌తో పాటు వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాను ప్రాథమిక, సెకండరీ సేవల రంగంతో గతంలో ఎన్నడూ లేని విధంగా రెండంకెల వృద్ధిలో నిలుపుతామన్నారు. వ్యవసాయ రంగంలో 20 శాతం అభివృద్ధిని సాధిస్తూ దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా వృద్ధిని సాధిస్తున్నామని వివరించారు. త్వరలో జిల్లా వ్యాప్తంగా లక్ష మంది పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టేందుకు కసరత్తు జరుపుతున్నట్లు చెప్పారు.

పండుగ వాతావరణంలో ‘జన్మభూమి’

జిల్లాలో జరిగే ఐదో విడత జన్మభూమి–మాఊరు కార్యక్రమం గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి గ్రామంలో పండుగ వాతావరణంలో నిర్వహిస్తామన్నారు. జన్మభూమిలో ప్రతి గ్రామానికి ఉదయం, మధ్యాహ్నం రెండు బృందాలు పర్యటిస్తాయని పేర్కొన్నారు. గ్రామసభల్లో మూడున్నర ఏళ్లలో జరిగిన అభివృద్ధితో పాటు భవిష్యత్తులో జరిగే సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తామన్నారు.

కక్షిదారులకు సత్వర న్యాయం ధ్యేయం

గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి హరిహరనాథశర్మ



సర్వమత ప్రార్థనలు చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి హరిహరనాథశర్మ తదితరులు

మాచర్ల: కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు అదనపు కోర్టులు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి హరిహరనాథశర్మ అన్నారు. స్థానిక కోర్టు ప్రాంగణంలో రెండో అదనపు సివిల్ కోర్టును ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసులు త్వరగతిన పరిష్కరించడంలో న్యాయవాదులు చొరవ చూపాలన్నారు. అనేక అంశాలపై న్యాయవాదులకు సూచనలు ఇచ్చారు. అనంతరం నిర్వహించిన సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, న్యాయవాది పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీ, మాజీ అధ్యక్షుడు సీహెచ్. నాగిరెడ్డి, సివిల్ జడ్జిలు ఎ.అజయ్‌కుమార్, సులోచనరాణి, రిటైర్డ్ ఐజీ నర్సయ్య, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

నీతి కథలు చదవడం పిల్లలకు అలవాటు చేయాలి

ఏపీ గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రావి శారద



మాట్లాడుతున్న అరసం ప్రధాన కార్యదర్శి శివప్రసాద్

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు) : నీతి కథల పుస్తకాలు చదవడాన్ని తల్లిదండ్రులు పిల్లలకు అలవాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రావి శారద అన్నారు. ఆదివారం ప్రజాశక్తినగర్‌లోని శిఖర స్కూల్ ఆవరణలో అమరావతి పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో ముద్రించిన బాలల నీతి కథాస్రవంతి (నీతి కథల పుస్తకాలు)ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ రోజులో పది నిమిషాలు అయినా పిల్లలతో పుస్తకాలను చదివే అలవాటు చేయాలని చెప్పారు. తమ సంస్థ ఆధ్వర్యంలో మూడేళ్లుగా ఇళ్లల్లో చదివేసిన పుస్తకాలను సేకరించి వాటిని అవసరమైన వారికి అందజేస్తున్నామని తెలిపారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అలపర్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ పుస్తకాలు చదవడం వల్ల మానసికంగా చాలా ప్రశాంతత, ఏకాగ్రత లభిస్తుందని తెలిపారు. అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ మాట్లాడుతూ సాంకేతికంగా ఎంత అభివృద్ధి చెందినా నీతి కథల పుస్తకాలకు ఉన్న ఆదరణ తగ్గదని చెప్పారు. దాసరి వెంకట రమణ, డాక్టర్ గంగాశెట్టి శివకుమార్, ఎం.కృష్ణకుమారి, బి.ఇంద్రాణి, పి.హరినాథరెడ్డి, కొండపల్లి మాధవరావు పాల్గొన్నారు.

కోర్టుకు వెళ్తుండగా ఇద్దరు మైనర్లకు అస్వస్థత

పట్నంబజారు (గుంటూరు) : పోలీసుస్టేషన్ నుంచి కోర్టుకు తీసుకుని వెళుతుండగా ఇద్దరు మైనర్లు అస్వస్థతకు గురైన సంఘటన నగరంలో చోటు చేసుకుంది. రాజీవ్ గాంధీ నగర్, సమతా నగర్‌కు చెందిన ఇద్దరు మైనర్లు ఒక కిడ్నాప్ కేసులో నిందితులుగా ఉన్నారు. వీరిని ఆదివారం ఉదయం పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచేందుకు వెళుతున్న క్రమంలో వాంతులు చేసుకున్నారు. దీంతో జీజీహెచ్‌కు తరలించి చికిత్సను అందజేస్తున్నారు. బాలురు ఇద్దరూ శనివారం ఎలుకల మందు తిన్నారని, జీజీహెచ్‌లో చికిత్స తీసుకుని ఆ రోజు రాత్రే వెళ్లిపోయారని ఎస్‌ఐ సీహెచ్.కిశోర్ తెలిపారు. ఈ ఘటనపై కూడా విచారణ చేస్తున్నామని, ప్రస్తుతం వారికి ప్రమాదం లేదని వివరించారు.

7న యాదవ వివాహ పరిచయ వేదిక

రైల్వేస్టేషన్ (విజయవాడ) : యాదవ వివాహ పరిచయ వేదిక కార్యక్రమం ఈ నెల 7వ తేదీ సత్యనారాయణపురం భగత్‌సింగ్ రోడ్డులోని నాడార్ ఫంక్షన్ హాల్‌లో జరుగుతుందని యాదవ సేవా సమితి అధ్యక్షుడు దర్శి మధుసూదన యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం రైల్వే ఇనిస్టిట్యూట్ హాల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆసక్తి గల తల్లిదండ్రులు తమ కుమార్తె, కుమారుడు ఫొటో, బయోడేటాతో రావాలని కోరారు. వధువు, వరుడిని కూడా తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 81258 17994 సెల్ నంబరును సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి యాదవ నాయకులు పాల్గొంటారని మధుసూదన యాదవ్ తెలిపారు.

‘జన్మభూమి’లో జలవనరులపై సమగ్ర చర్చ

: మంత్రి ఉమా



మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమా.

సాక్షి, విజయవాడ : జిల్లాలో ఈ నెల 2వ తేదీ నుంచి జరిగే జన్మభూమి కార్యక్రమంలో 7న ప్రతి గ్రామంలోనూ భూగర్భ జలాలు, వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన సమగ్ర అంశాలపై చర్చిస్తామని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. నగరంలోని రాష్ట్ర జలవనరుల శాఖ ఆవరణలో మైలవరం నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభల్లో మూడున్నరేళ్లుగా జరుగుతున్న అభివృద్ధి గురించి వివరించాలన్నారు. కలెక్టర్ బి.లక్ష్మీకాంతం మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో రెండు బృందాలు గ్రామసభల్లో పాల్గొని గత జన్మభూమిలో ప్రజాసమస్యలపై పరిష్కారాలతో పాటు ప్రస్తుత జన్మభూమిలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని చెప్పారు. సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ గద్దె అనూరాధ, జిల్లా పరిషత్ సీఈవో శ్రీదేవి, సోషల్ వెల్ఫేర్ జేడీ ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ ప్రసాద్, మైలవరం నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

న్నారు. గురజాలకు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు ఝలు శ్వేత మాధురి ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.

భారత్ అద్భుత విజయాలు సాధించాలి

మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్ మిథాలి రాజ్



గుంటూరు స్పోర్ట్స్: నూతన సంవత్సరంలో భారత్ అద్భుత విజయాలు సాధించాలని ఇండియా మహిళ జట్టు కెప్టెన్ మిథాలి రాజ్ అన్నారు. ఆదివారం మంగళగిరిలోని ఏసీఏ క్రికెట్ అకాడమిలో నూతన సంవత్సర సంబరాలు నిర్వంచారు. ఈ సందర్భంగా మిథాలి రాజ్ కేక్‌ను కట్ చేశారు. 2018లో భారత దేశం క్రీడా రంగంలో అగ్రస్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏసీఏ సభ్యుడు, సీనియర్ క్రికెటర్ అన్నంరాజు సాయిరామ్ పాల్గొన్నారు.

ముగిసిన గ్రిగ్ మెమోరియల్ బాలికల పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు

అవనిగడ్డ:

స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహించిన జిల్లా స్థాయి సెకండరీ పాఠశాలల 81వ గ్రిగ్ మెమోరియల్ బాలికల సెంట్రల్ జోన్ క్రీడల పోటీలు ముగిశాయి. ఆదివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీలు బొడ్డు నాగేశ్వరరావు, ఏఎస్ రామకృష్ణ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ పోటీలు దోహదపడతాయన్నారు. పోటీల్లో జిల్లావ్యాప్తంగా 86 పాఠశాలలకు చెందిన 850 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

జూనియర్ విజేతలు వీరే..

జూనియర్స్ విభాగం వంద మీటర్ల పరుగు పోటీలో ఎన్.ప్రశాంతి ప్రథమ స్థానం (తెన్నేరు), జి.లక్ష్మి ద్వితీయ (లింగారెడ్డిపాలెం), బి.మేఘన తృతీయ (ఉయ్యూరు), 200 మీటర్ల విభాగంలో బి.మేఘన ప్రథమ (ఉయ్యూరు), జి.లక్ష్మి ద్వితీయ (లింగారెడ్డిపాలెం), సీహెచ్ హేమలత తృతీయ (అవనిగడ్డ), 400 మీటర్ల విభాగంలో కె.మీనాక్షి ప్రథమ (వివేకానంద, విజయవాడ), జి.లక్ష్మి ద్వితీయ (లింగారెడ్డిపాలెం), పి.లిఖిత తృతీయ (ఉయ్యూరు), 600 మీటర్ల విభాగంలో కె.మీనాక్షి ప్రథమ (వివేకానంద విజయవాడ), పి.షిరిడీప్రియ ద్వితీయ (ఉయ్యూరు), కేవీస్ గాయత్రి తృతీయ (కాటూరు), 4 X100లో ఉయ్యూరు ప్రథమ, అవనిగడ్డ ద్వితీయ, మోపిదేవి తృతీయ స్థానాల్లో విజయం సాధించారు. లాంగ్ జంప్‌లో కె.మీనాక్షి ప్రథమ (వివేకానంద, విజయవాడ), పి.షిర్డిప్రియ ద్వితీయ (ఉయ్యూరు), షేక్ నాగూర్‌బీ తృతీయ (తెన్నేరు), హైజంప్‌లో కె.భూమిక ప్రథమ (తెన్నేరు), వై.ధనలక్ష్మి ద్వితీయ (పెడసనగల్లు), కె.మధులత తృతీయ (అగినపర్రు), షాట్‌పుట్‌లో జె.రత్నకుమారి ప్రథమ (పామర్రు), సీహెచ్ శోభారాణి ద్వితీయ (పామర్రు), ఎం.ప్రియాంక తృతీయ (అవనిగడ్డ), డిస్కస్ త్రోలో సీహెచ్ సుధారాణి ప్రథమ, జె.రత్నకుమారి ద్వితీయ (పామర్రు), ఎం.ప్రియాంక తృతీయ (అవనిగడ్డ), బాడ్మింటన్ జూనియర్ విభాగంలో రాయవరం విన్నర్‌గా, చల్లపల్లి విజయ కాన్వెంట్ రన్నర్‌గా, షటిల్‌లో అవనిగడ్డ నారాయణ విన్నర్‌గా, పెదకళ్లేపల్లి రన్నర్‌గా నిలిచారు.

సీనియర్స్ విజేతలు వీరే..

800 మీటర్ల పరుగు పందెంలో ఎం.హిమబిందు ప్రథమ (మేడూరు), జి.శిరీష ద్వితీయ, ఎన్.బాల పావని తృతీయ (గొడవర్రు), వాలీబాల్‌లో చల్లపల్లి విజయ కాన్వెంట్ విన్నర్‌గా, కాజకు రన్నర్‌గా నిలవగా, త్రోబాల్‌లో తమిరిశ జట్టు విన్నర్‌గా, ఘంటసాల జట్టు రన్నర్‌గా, లాంగ్‌జంప్‌లో తిమ్మన పల్లవి ప్రథమ (అవనిగడ్డ), ఎం.వీరకుమారి ద్వితీయ (కాటూరు), జి.శిరీష తృతీయ (గడవర్రు), కబడ్డీలో కె.కొత్తపాలెం విన్నర్‌గా, తలగడదీవి రన్నర్‌గా, హైజంప్‌లో వై.పావని ప్రథమ (తాడంకి), బి.ప్రియాంక ద్వితీయ, సీహెచ్ మమత తృతీయ (కాజ) స్థానం పొందినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీవీ కనకదుర్గ, జెడ్పీటీసీ కొల్లూరి వెంకటేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మత్తి హరగోపాల్, ప్రధాన కార్యదర్శి వాకా నాగరాజు, ప్రధానోపాధ్యాయురాలు ఐ.పద్మారాణి, పీఈటీ కేవీస్ ప్రసాద్, బీఎన్‌జీ గోపాల్‌తో పాటు పలు ప్రాంతాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోరంతలను కొండంతలుగా చెప్పడమే 'అతిశయోక్తి'



గంగనపల్లె వెంకటరమణ
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జెడ్పీహెచ్ఎస్, పి.వి.జి. పల్లె,
పుల్లంపేట, వైఎస్ఆర్ కడప జిల్లా



అమరావతి

సామర్థ్యం: 3. భాషాంశాలు (పదజాలం)

♦ కింది పదాలకు అర్థాలు రాసి, వాటిని సొంత వాక్యాల్లో ప్రయోగించండి.

1. దగ్గర = చేరువలో, సమీపంలో
రాజంపేట పట్టణానికి దగ్గరలో అన్నమాచార్యుల జన్మస్థలం తాళ్లపాక గ్రామం ఉంది.
2. జగజ్జేగీయమానం = ప్రపంచంచే కీర్తింపబడటం
చరిత్రలో అలెగ్జాండర్ జగజ్జేగీయమానంగా వెలుగొందాడు.
3. వైభవోపేతం = వైభవంతో కూడి ఉండటం
జనక మహారాజు తన కుమార్తె సీత వివాహాన్ని వైభవోపేతంగా జరిపించాడు.
4. పునీతం = పవిత్రం
తథాగతుని పాదస్పర్శతో అమరారామం పునీతమైందని బౌద్ధుల విశ్వాసం.
5. ముగ్ధులు = ఆనంద పరవశులు
హరిక అద్భుత నృత్య ప్రదర్శనను చూసిన ప్రేక్షకులు ముగ్ధులయ్యారు.

♦ కింది పదాలకు పర్యాయ పదాలు రాసి, వాటితో సొంత వాక్యాలు రాయండి.

1. కీర్తి = యశస్సు, ఖ్యాతి
మన ఆంధ్రప్రదేశ్ కీర్తి పతాకం వినువీధుల్లో రెపరెపలాడాలి.
ఎంతోమంది ఖ్యాతి గడించినవారు ఆంధ్రప్రదేశ్ యశస్సును పెంచారు.
2. కానుక = చందా, కానిక
నేను వినాయక చవితి ఉత్సవాలకు చందా ఇచ్చాను.
అలా కానిక ఇవ్వడం నాకెంతో సంతోషాన్నిచ్చింది.
3. గ్రంథం = పుస్తకం, పొత్తం
పుస్తకాలను పువ్వుల్లాగ చూసుకోవాలి. పొత్తములను మురికి చేయరాదు.
4. రాజు = ప్రభువు, నరపతి
విజయనగర ప్రభువు శ్రీకృష్ణదేవరాయలు. ఆ నరపతి కొలువులో అష్టదిగ్గజ కవులు ఉండేవారు.
5. పురం = నగరం, పట్టణం
మేము కడప నగరంలో నివసిస్తున్నాం. మా పట్టణమంటే మాకెంతో ఇష్టం.
6. సందేహం = అనుమానం, సందిగ్ధం
విద్యార్థులకు చదివేటప్పుడు అనుమానాలు వస్తాయి. ఆ సందిగ్ధాలను ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలి.

వ్యాకరణాంశాలు

♦ కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.

1. భయపడు = భయము + పడు – పడ్వాదుల సంధి
2. సందేహపడు = సందేహము + పడు – పడ్వాదుల సంధి
3. ఆనందపడు = ఆనందము + పడు – పడ్వాదుల సంధి
4. సన్నుతి = సత్ + నుతి – అనునాసిక సంధి
5. భంగపడు = భంగము + పడు – పడ్వాదుల సంధి

♦ కింది ప్రత్యక్ష వాక్యాలను పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.

1. 'నేను నేటి సినిమాలను చూడలేకపోతున్నాను' అని అమ్మతో అన్నాను.
జ. తాను నేటి సినిమాలను చూడలేకపోతున్నానని అమ్మతో అన్నాడు.
2. 'నీకివ్వాల్సింది ఏమీలేదు' అని నాతో అతడన్నాడు.
జ. నాకివ్వాల్సింది ఏమీ లేదని నాతో అతడన్నాడు.

♦ కింది వాక్యాలను ప్రత్యక్ష కథనంలోకి మార్చి రాయండి.

1. సుందరకాండ చదవాలని తనకు ఉపాధ్యాయుడు చెప్పాడు.
జ. 'సుందరకాండ చదువు' అని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు.
2. వాళ్ళమ్మ చెప్పింది భానుప్రకాశ్ ఊరికెళ్లాడని.
జ. 'భానుప్రకాశ్ ఊరికెళ్లాడు' అని వాళ్ళమ్మ చెప్పింది.
3. ప్రజ్ఞ పద్యాలు బాగా పాడిందని అందరూ అనుకుంటున్నారు.
జ. 'ప్రజ్ఞ పద్యాలు బాగా పాడింది' అని అందరను కుంటున్నారు.

♦ కింది వాక్యాలలోని అలంకారాలను గుర్తించండి. లక్షణాలను రాయండి.

1. వాడు తాటిచెట్టంత పొడవు ఉన్నాడు.
2. దేవాలయ గోపురాలు ఆకాశానికంటుతున్నాయి.
3. రంగయ్య పొలంలో బంగారం పండింది.

జ: పై మూడు వాక్యాల్లో అతిశయోక్తి అలంకారం ఉంది.
లక్షణం: విషయాన్ని ఉన్నదాని కంటె ఎక్కువచేసి చెప్పడాన్ని అతిశయోక్తి అంటారు లేదా గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.

♦ కింది పద్యంలోని అలంకారాన్ని గుర్తించండి. లక్షణ సమన్వయం చేయండి.

కందం: చుక్కలు తలపూవులుగా
అక్కజముగ మేను పెంచి యంబర వీధిన్
వెక్కసమై చూపట్టిన
అక్కోమలి ముదము నొందె ఆత్మస్థితిలోన్

జ. పద్యంలో అతిశయోక్తి అలంకారం ఉంది.
లక్షణం: గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.
సమన్వయం: హనుమంతుడు తన శరీరాన్ని పెంచాడు. అప్పుడు ఆకాశంలోని నక్షత్రాలు హనుమంతుని తలలో పూవులుగా కనబడ్డాయని చెప్పడం జరిగింది. ఎంత ఎత్తుకెదిగినా ఆకాశంలోని నక్షత్రాలు తల పూవులుగా ఉండడం అనేది జరగదు. కాబట్టి ఇది అతిశయోక్తి అలంకారం అవుతుంది.

మాతృభావన

ప్రకృతి పదాలు – వికృతి పదాలు

1. రాజ్ఞి – రాణి	2. ఆజ్ఞ – ఆన
3. ఛాయ – చాయ	4. రత్నము – రతనము
5. భక్తి – బత్తి	6. గౌరవము – గారవము
7. బ్రహ్మ – బమ్మ / బొమ్మ	8. పుణ్యము – పున్నెము
9. జ్యోతి – జోతి	10. రాశి – రాసి
11. గృహము – గీము	12. దోషము – దోసము
13. అంబ– అమ్మ	14. భాగ్యము – బాగ్గెము

వ్యుత్పత్త్యర్థాలు

వ్యుత్పత్తి పదం	వ్యుత్పత్తి	అర్థం
1. శివుడు	సాధువుల హృదయంలో శయనించి ఉండేవాడు, మంగళప్రదుడు	ఈశ్వరుడు
2. పతివ్రత	పతిని సేవించడమే వ్రతంగా కలిగినది	సాధ్వి
3. పురంధ్రి	గృహమును ధరించునది	ఇల్లాలు
4. అంగన	శ్రేష్ఠమైన అవయవాలు కలది	స్త్రీ

నానార్థాలు

1. వాసము = ఇల్లు, వస్త్రం
2. సూత్రము = దారం, వ్యాకరణ సూత్రం, నియమం
3. చరణము = పాదం, పద్యపాదం, వేదభాగం, కిరణం
4. హరి = కోతి, ఇంద్రుడు, విష్ణువు
5. రత్నము = మణి, శ్రేష్ఠము, సూదంటు రాయి

♦ కింది పద్య పాదాల్లోని అలంకారాన్ని గుర్తించండి. దాని లక్షణం రాయండి.

'అనుచున్ జీవుఖు మీఖు కన్నుఁగవతో, నాస్పందతోష్ఠంబుతో ఘన హుంకారముతో నటద్భ్రుకుటితో గర్జిల్లు నా భోసలేశున్ జూడన్ ...'

అలంకారం: స్వభావోక్తి
లక్షణం: జాతి, గుణ, క్రియాదులను ఉన్నవి ఉన్నట్లుగా వర్ణిస్తే దాన్ని స్వభావోక్తి అలంకారం అంటారు.

♦ కింది పద్య పదాలకు గురు, లఘువులను గుర్తించి, గణ విభజన చేసి, అవి ఏ పద్యాలకు సంబంధించినవో రాయండి.

1. మ | స | జ | స | త | త | గ
UUU | IIU | IUI | IIU | UUI | UUI | U
ఆయేమీ యొకరా జీవాన మునుబు భ్యావాస ముణ్డెచ్చి నా
పద్యం: శార్దూలం
గణాలు: మ, స, జ, స, త, త, గ
యతి మైత్రి: 1-13 అక్షరాలు

2. స | భ | ర | న | మ | య | వ
IIU | UII | UIU | III | UUU | IUU | IU
అనల జ్యోతుల నీపతి వ్రతలం బాపాచా రులెడా యుభూ
పద్యం: మత్తేభం
గణాలు: స, భ, ర, న, మ, య, వ
యతి మైత్రి: 1-14 అక్షరాలు

♦ కింది పదాలను విడదీసి, సంధి పేర్లు రాయండి.

1. పుణ్యావాసము = పుణ్య + ఆవాసము – సవర్ణదీర్ఘ సంధి
2. మదోన్మాదము = మద + ఉన్మాదము – గుణ సంధి
3. స్నిగ్ధాంబుద = స్నిగ్ధ + అంబుద – సవర్ణదీర్ఘ సంధి
4. సరభసోత్సాహం = సరభస + ఉత్సాహం – గుణసంధి
5. గుణౌద్ధత్యం = గుణ + ఔద్ధత్యం – వృద్ధి సంధి
6. రసైక స్థితి = రస + ఏకస్థితి – వృద్ధి సంధి
7. బంధమూడ్చి = బంధము + ఊడ్చి – ఉత్వ సంధి
8. అవ్వారల = ఆ + వారల – త్రిక సంధి
9. భక్తులు = భక్త + ఆలు – రుగాగమ సంధి
10. బాలెంతరాలు = బాలెంత + ఆలు – రుగాగమ సంధి
11. గుణవంతురాలు = గుణవంత + ఆలు – రుగాగమ సంధి
12. దేశాల = దేశము + ల – ఉలుఎల సంధి
13. పుస్తకాలు = పుస్తకము + లు – ఉలుఎల సంధి
14. సమయాన = సమయము + న – ఉలుఎల సంధి
15. వాఙ్మయం = వాక్ + మయం – అనునాసిక సంధి
16. రాణ్మహేంద్రవరం = రాట్ + మహేంద్రవరం – అనునాసిక సంధి
17. జగన్నాథుడు = జగత్ + నాథుడు – అనునాసిక సంధి
18. తన్మయము = తత్+ మయము – అనునాసిక సంధి
19. రాణ్మణి = రాట్ + మణి – అనునాసిక సంధి
20. మరున్నందనుడు = మరుత్ + నందనుడు – అనునాసిక సంధి

జానపదుని జాబు

♦ కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.

1. ఆహాహా = ఆహా + ఆహా – ఆమ్రేడిత సంధి
2. ఏమేమి = ఏమి + ఏమి – ఆమ్రేడిత సంధి
3. అక్కడక్కడ = అక్కడ + అక్కడ – ఆమ్రేడిత సంధి
4. పట్టపగలు = పగలు + పగలు – ఆమ్రేడిత సంధి
5. పూరెమ్మ = పూవు + రెమ్మ – ప్రాతాది సంధి
6. పూదోట = పూవు + తోట – ప్రాతాది సంధి
పూ + తోట – సరళాదేశ సంధి
7. మీఁగడ = మీదు + కడ – ప్రాతాది సంధి
మీ + కడ – సరళాదేశ సంధి
8. కెందామరలు = కెంపు + తామరలు – ప్రాతాది సంధి
కెం + తామరలు – సరళాదేశ సంధి
9. ప్రాయిల్లు = ప్రాత + ఇల్లు – ప్రాతాది సంధి
ప్రా + ఇల్లు – యడాగమ సంధి

♦ కింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యాలుగా మార్చి రాయండి.

1. మహేశ్ పాఠం చదివాడు. మహేశ్ పాఠం అర్థం చేసుకున్నాడు.
జ. మహేశ్ పాఠం చదివి, అర్థం చేసుకున్నాడు.
2. వైద్యుడు ప్రథమ చికిత్స చేస్తాడు. వైద్యుడు మందులు ఇస్తాడు.
జ. వైద్యుడు ప్రథమ చికిత్స చేశాక మందులు ఇస్తాడు.
3. మనస్విని టీవీ చూస్తుంది. మనస్విని నృత్యం చేస్తుంది.
జ. మనస్విని టీవీ చూస్తూ నృత్యం చేస్తుంది.

♦. కింది సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యాలుగా మార్చి రాయండి.

1. రామకృష్ణారెడ్డి గురువు. వేంకటరమణ శిష్యుడు.
జ. రామ కృష్ణారెడ్డి వేంకటరమణలు గురుశిష్యులు.
2. చందన సంగీతం నేర్చుకుంటుంది. చందన నృత్యం నేర్చుకుంటుంది.
జ. చందన సంగీతం, నృత్యం నేర్చుకుంటుంది.
3. హరికకు పాడటమంటే ఆసక్తి. హరికకు వినడమంటే విరక్తి.
జ. హరికకు పాడటమంటే ఆసక్తి, కానీ వినడమంటే విరక్తి.
4. రాజు బడికి వచ్చాడు. నాయుడు బడికి వచ్చాడు. ప్రసాద్ బడికి వచ్చాడు.
జ. రాజు, నాయుడు, ప్రసాద్‌లు బడికి వచ్చారు.
5. ఆయన కవి. ఆయన గాయకుడు. ఆయన విద్యావేత్త.
జ. ఆయన కవి, గాయకుడు, విద్యావేత్త.

సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ

ప్రకృతి వైపరీత్యాలు

డీఎస్సీ సోషల్ స్టడీస్ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతాలు ఏవి?
   ఎ) తూర్పు, ఈశాన్య ప్రాంతాలు
   బి) తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు
   సి) పశ్చిమ, నైరుతి ప్రాంతాలు
   డి) పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు
2. వరదలు ఎక్కువగా సంభవించే మైదాన ప్రాంతాలు ఏవి?
   ఎ) గంగా సింధూ మైదానం
   బి) దక్కన్ పీఠభూమి మైదాన ప్రాంతం
   సి) కృష్ణా- గోదావరి డెల్టా మైదానం
   డి) గంగా-బ్రహ్మపుత్ర మైదానం
3. దక్షిణ భారతదేశంలో తీవ్ర కరువుకు గురయ్యే ప్రాంతం ఏది?
   ఎ) రాయలసీమ (ఆంధ్రప్రదేశ్)
   బి) కొంగునాడు (తమిళనాడు)
   సి) దక్షిణ తెలంగాణ
   డి) వయనాడు (కేరళ)
4. కింది వాటిలో వేగంగా వచ్చే విపత్తులు కానివి ఏవి?
   ఎ) అగ్నిపర్వతాలు పగిలిపోవడం
   బి) కొండ చరియలు విరిగిపడటం
   సి) వరదలు రావడం
   డి) కరువుకాటకాలు సంభవించడం
5. కింది వాటిలో విపత్తుల నిర్వహణ చర్యలకు కు సంబంధించనిది ఏది?
   ఎ) విపత్తులు రాకుండా ఆపడం
   బి) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం
   సి) విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను ఏర్పరచడం
   డి) పైవేవీ కావు
6. 'సునామీ' అనే పదంలో 'సు' అంటే జపాన్ భాషలో అర్థమేమిటి?
   ఎ) అల బి) ప్రమాదం
   సి) సముద్రం డి) రేవు
7. సునామీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
   ఎ) సునామీ అలలు తీరాన్ని చేరుతున్నప్పుడు వాటి వేగం, తరంగ దైర్ఘ్యం తగ్గుతుంది
   బి) సముద్రంలో భూపలకల కదలికల వల్ల, అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల, కొండచరియలు విరిగిపడటం వల్ల సునామీ వస్తుంది
   సి) రోజులో ఏ సమయంలోనైనా సునామీ సంభవించవచ్చు
   డి) పైవన్నీ సరైనవే
8. తక్కువ వర్షపాతం కురవడం అంటే?
   ఎ) సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటం
   బి) సగటు వర్షపాతం కంటే 20-59 శాతం తక్కువగా వర్షం పడటం
   సి) సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు వర్షపాతం ఉండడం
   డి) సగటు వర్షపాతంలో 60 శాతం కంటే తక్కువగా వర్షం పడటం
9. కరువు ప్రభావం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల్లో కింది వాటిలో లేనిది ఏది?
   ఎ) భూగర్భ నీటిమట్టం పడిపోతుంది
   బి) ప్రజల వలసలు పెరుగుతాయి
   సి) వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది
   డి) పైవేవీ కావు
10. IWMPను విస్తరించండి.
   ఎ) Integrated Watershed Management Programme
   బి) Internal Water Management Programme
   సి) Integrated Water Maintenance Project
   డి) Internal Watershed Management Project
11. 'టెర్రరిజం' (ఉగ్రవాదం) అనే ఆంగ్ల పదం 'Terrorisme' అనే ఏ భాషాపదం నుంచి ఉద్భవించింది?
   ఎ) గ్రీక్ బి) ఫ్రెంచ్
   సి) లాటిన్ డి) ఇటాలియన్
12. భూకంపం సంభవించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
   ఎ) భూకంప నాభి
   బి) భూకంప అధికేంద్రం
   సి) భూకంప ద్రోణి
   డి) భూకంప పరివాహం
13. భూకంపాలను నమోదు చేసే కేంద్రాలకు మొదటగా చేరే తరంగాలు ఏవి?
   ఎ) P తరంగాలు బి) S తరంగాలు
   సి) M తరంగాలు డి) L తరంగాలు
14. కింది వాటిలో 'ర్యాలీ తరంగాలు' ఏవి?
   ఎ) P తరంగాలు బి) S తరంగాలు
   సి) T తరంగాలు డి) L తరంగాలు
15. భూ ఉపరితలంపై నష్టానికి కారణమవుతున్న భూకంప తరంగాలు ఏవి?
   ఎ) ప్రాథమిక తరంగాలు
   బి) గౌణ తరంగాలు సి) దీర్ఘ తరంగాలు
   డి) చర్యశీలా తరంగాలు
16. లోతునాభి (Deep Focus) భూకంపాలు అంటే?
   ఎ) భూకంప నాభి లోతు 300కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
   బి) భూకంప నాభి లోతు 500కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
   సి) భూకంప నాభి లోతు 300కి.మీ.- 500కి.మీ. మధ్య ఉండి ఏర్పడే భూకంపాలు
   డి) భూకంప అభికేంద్రానికి అతి లోతుగా ఏర్పడే భూకంపాలు
17. కింది వాటిలో భూకంపాలు సంభవించడానికి కారణం కానిది ఏది?
   ఎ) హిమ సంపాతాలు
   బి) భూపాతాలు
   సి) అత్యధిక స్థాయిలో అంతర్భూజల నిక్షేపాలను వినియోగించడం
   డి) పైవేవీ కావు
18. అత్యధికంగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో కింది వాటిలో లేనిది ఏది?
   ఎ) అలూషియన్ ద్వీపాలు
   బి) కాకసమ్ పర్వతాలు
   సి) కురైల్ ద్వీపాలు డి) అకైషీ పర్వతాలు
19. కింది వాటిలో అత్యంత తీవ్ర భూకంపం ఏది?
   ఎ) కోయనా భూకంపం (మహారాష్ట్ర- 1967)
   బి) ఉత్తర కాశీ భూకంపం (ఉత్తరప్రదేశ్- 1991)
   సి) లాతూరు భూకంపం (మహారాష్ట్ర- 1993)
   డి) భుజ్ భూకంపం(గుజరాత్- 2001)
20. 'ఫూజిటా స్కేలు' ఏ ప్రకృతి విధ్వంసాన్ని వర్గీకరిస్తుంది?
   ఎ) భూకంపాలు బి) టొర్నెడొలు
   సి) సునామీలు డి) భూపాతాలు
21. జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
   ఎ) డిసెంబర్ 28 బి) అక్టోబర్ 29
   సి) మే 10 డి) జూన్ 27
22. సాధారణంగా సునామీ సగటు వేగం ఎంత ఉంటుంది?
   ఎ) 800 కి.మీ./గం.
   బి) 500 కి.మీ./గం.
   సి) 1000 కి.మీ./గం.
   డి) 200 కి.మీ./గం.
23. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
   ఎ) ఇవా (హవాయి)
   బి) హోనోలులు (హవాయి)
   సి) పాల్మర్ (అలస్కా) డి) గోవా
24. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికారిక సంస్థను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
   ఎ) 2005 బి) 2006
   సి) 2008 డి) 2009
25. జాతీయ విపత్తు స్పందన దళం (National Disaster Response Force) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
   ఎ) హైదరాబాద్ బి) చెన్నై
   సి) న్యూఢిల్లీ డి) ముంబై
26. కింది వాటిలో విపత్తు నిర్వహణ చర్యల్లో భాగం కాని కార్యక్రమం ఏది?
   ఎ) సహాయక చర్యలు చేపట్టడం
   బి) నియంత్రణ
   సి) పునరావాసం కల్పించడం
   డి) ఉపశమన చర్యలు
27. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
   ఎ) కేంద్ర హోం మంత్రి
   బి) కేంద్ర రక్షణ మంత్రి
   సి) కేంద్ర పర్యావరణ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
   డి) ప్రధానమంత్రి
28. 'డిజాస్టర్' (విపత్తు) అనే ఆంగ్ల పదం 'Dusaster' అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
   ఎ) ప్రమాదకరమైన పక్షి
   బి) దుష్ట రాక్షసి సి) చెడు నక్షత్రం
   డి) శాంతి దేవత
29. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.0గా నమోదైతే, అది ఎన్ని అణుబాంబుల శక్తితో సమానంగా అంచనా వేస్తారు?
   ఎ) 100 బి) 1000
   సి) 10 డి) 10,000
30. ఇప్పటివరకు అత్యధిక ప్రాణ నష్టం కలిగించిన తుఫాన్ ఏది?
   ఎ) కత్రినా బి) టిప్
   సి) భోలా డి) ఐలా
31. భూకంప సముద్ర తరంగం అంటే?
   ఎ) భూకంపం బి) సునామీ
   సి) టొర్నెడొ డి) భూపాతం
32. 'టొర్నెడొ' అనే ఆంగ్ల పదం 'Tronada' అనే స్పానిష్ భాషాపదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
   ఎ) గాలి తుఫాను బి) మెరుపుల వర్షం
   సి) భయంకరమైన ఉరుము
   డి) ఉరుముల తుఫాను
33. అతి తీవ్రమైన టొర్నెడొల వాయువేగం గంటకు ఎన్ని కిలోమీటర్లు?
   ఎ) 100 పైన బి) 200 పైన
   సి) 300 పైన డి) 500 పైన
34. కాన్సాస్ (USA) నగరంలోని ఒక పిండి బస్తా ఏ ప్రకృతి విపత్తు వల్ల 177 కి.మీ. దూరంలోని ప్రదేశంలో లభించింది?
   ఎ) సునామీ బి) భూపాతం
   సి) వరదలు డి) టొర్నెడొ
35. ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన టొర్నెడొలు ఏ దేశంలో సంభవిస్తున్నాయి?
   ఎ) యు.ఎస్.ఎ. బి) కెనడా
   సి) బంగ్లాదేశ్ డి) న్యూజిలాండ్
36. భూపాతాలకు దారితీసే ప్రధాన కారణాల్లో కింది వాటిలో లేనిది ఏది?
   ఎ) భూసహజ ప్రకంపనలు
   బి) అటవీ నిర్మూలన
   సి) శిలా శైథిల్యం డి) గనుల తవ్వకం
37. 'అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు దశాబ్దం'గా యూఎన్‌వో ఏ కాలాన్ని ప్రకటించింది?
   ఎ) 2000-2010 బి) 1990-2000
   సి) 2005-2015 డి) 2010-2020
38. కింది వాటిలో 'కేంద్రీయ ఉద్భేదనం' ద్వారా ఏర్పడిన అగ్నిపర్వతం ఏది?
   ఎ) ఎట్నా బి) క్రాకటోవా
   సి) కిలిమంజారో డి) హేల్యాకోలా
39. కింది వాటిలో ప్రపంచ మధ్య పర్వత మేఖలలో ఉన్న అగ్నిపర్వతం ఏది?
   ఎ) వెసూవియస్ బి) ఫ్యూజియామా
   సి) బారెన్ డి) మానాలోవా
40. 'మధ్యధరా సముద్రపు దీపస్తంభం' అని ఏ అగ్నిపర్వతాన్ని పిలుస్తారు?
   ఎ) కిలిమంజారో బి) స్ట్రాంబోలి
   సి) నార్కొండం డి) ఫ్యూజియామా
41. సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
   ఎ) ఢాకా బి) కొలంబో
   సి) ఖాట్మండ్ డి) న్యూఢిల్లీ
42. ప్రపంచ విపత్తు నివేదికను ఎవరు తయారు చేస్తారు?
   ఎ) యూఎన్‌వో
   బి) ఇంటిగ్రేటెడ్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్
   సి) ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ
   డి) ఇంటర్నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్
43. విపత్తు నిర్వహణలో అత్యంత ముఖ్యమైన అంశం ఏది?
   ఎ) ఉపశమన చర్యలు
   బి) విపత్తు హెచ్చరిక సి) పునరావాసం
   డి) నష్ట నివారణ చర్యలు

సమాధానాలు

1) బి	2) డి	3) ఎ	4) డి	5) ఎ
6) డి	7) డి	8) బి	9) డి	10) ఎ
11) బి	12) ఎ	13) ఎ	14) డి	15) సి
16) ఎ	17) డి	18) బి	19) డి	20) బి
21) బి	22) ఎ	23) బి	24) ఎ	25) సి
26) బి	27) డి	28) సి	29) ఎ	30) సి
31) బి	32) డి	33) డి	34) డి	35) సి
36) ఎ	37) బి	38) ఎ	39) ఎ	40) బి
41) డి	42) సి	43) బి		

గతంలో వచ్చిన ప్రశ్నలు

1. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్ అగ్రం' వద్ద భూకంపం సంభవించింది. దాని 'S' తరంగాలు కింది వాటిలో ఏ ప్రాంతానికి ముందుగా చేరుతాయి? *(డీఎస్సీ-2012)*
   ఎ) బ్రెజిల్ బి) ఈజిప్ట్
   సి) ఆస్ట్రేలియా డి) అంటార్కిటికా
2. 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన చారిత్రాత్మక సునామీ మాగ్నిట్యూడ్ ఎంత? *(డీఎస్సీ-2012)*
   ఎ) 6.0 బి) 7.0
   సి) 8.0 డి) 9.0
3. ప్రపంచంలో అత్యంత చురుకుగా ఉన్న అగ్నిపర్వతం ఏది? *(టెట్-2017)*
   ఎ) మౌంట్ వెసూవియస్
   బి) స్ట్రాంబోలి
   సి) మౌంట్ కిలిమంజారో
   డి) ఫ్యూజియామా
4. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? *(టెట్ - 2014)*
   ఎ) టైఫూన్లు బి) హరికేన్లు
   సి) సైక్లోన్లు డి) విల్లీ-విల్లీ
5. ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు ఏవి? *(డీఎస్సీ-2006)*
   ఎ) S తరంగాలు బి) M తరంగాలు
   సి) L తరంగాలు డి) P తరంగాలు

సమాధానాలు

1) బి	2) డి	3) బి	4) బి	5) ఎ

కూచిపూడి నృత్య ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ



డిల్లీలో నృత్య ప్రదర్శన ఇస్తున్న వనిత, నాగపూజితలు

కైకలూరు: అంతర్జాతీయ కూచిపూడి నృత్య ప్రదర్శనలో కైకలూరు అభినవ నాట్య అకాడమీ విద్యార్థులు ప్రతిభ చూపి బంగారు పతకాలు సాధించారు. ఢిల్లీలోని సుభద్ర ఆడిటోరియంలో శుక్రవారం పూరవై సంస్కృతి కళా వికాసం కేంద్రం ఆధ్వర్యంలో సంమ్రితి సంకలనం – 2017 నాట్య పోటీలు నిర్వహించారు. కూచిపూడి అంశంలో కై కలూరు మండలం తామరకొల్లు ఎంపీటీసీ గంగుల శ్రీదేవి కుమార్తె వనిత, శ్యామలాంబపురానికి చెందిన వర్రే నాగపూజితలు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా నాట్యంలో తర్ఫీదు ఇచ్చిన అభినవ నాట్య అకాడమీ నిర్వాహకురాలు కూచిబొట్ల వెంకటజ్యోతిని పలువురు కై కలూరులో అభినందించారు.

కొనసాగుతున్న నగర సంకీర్తన



నగరసంకీర్తన నిర్వహిస్తున్న భక్తులు

మండవల్లి: మండవల్లి షిరిడీ సాయిబాబా ఆలయ నిర్వాహకుడు గుడివాడ చిట్టిబాబు ఆధ్వర్యంలో ధనుర్మాసం సందర్భంగా నిర్వహిస్తున్న నగర సంకీర్తన భక్తులను విశేషంగా అలరిస్తోంది. ధనుర్మాసం ప్రారంభం నుంచి జనవరి 13వ తేదీ వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నగర సంకీర్తన లో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అనాథలకు దుస్తులు పంపిణీ



అనాథాశ్రమ పిల్లలకు దుస్తులు పంపిణీ చేస్తున్న కాట్రగడ్డ నాని

కైకలూరు: ఏడాది చివరి రోజు పురస్కరించుకుని ఏలూరు రోడ్డులో స్వామి అయ్యప్ప దేవాలయ కమిటీ నిర్వాహకుడు కాట్రగడ్డ అనిల్‌కుమార్ (నాని) కైకలూరు వెలంపేట ఎయిం ఫర్ సేవ అనాథాశ్రమ చిన్నారులకు రూ.10 వేలు విలువ చేసే దుస్తులను ఆదివారం పంపిణీ చేశారు. అయ్యప్ప దేవాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో నాని మాట్లాడుతూ నూతన ఏడాది అందరికీ మంచి జరగాలన్నారు. దేవాలయం వద్ద గత ఏడాది అక్టోబరు 7 నుంచి అయ్యప్పలకు అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. నూతన ఏడాది జనవరి 8వ తేదీ వరకు అన్నదానం జరుగుతుందన్నారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ 18 మెట్లు కోసం ఏకరాయిని వితరణగా అందించారన్నారు. నవంబరు 2018 నాటికి మెట్లును ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.



మంగళగిరి ఆరో బెటాలియన్ పోలీస్ గ్రౌండ్‌లో వీడ్కోలు సభ అనంతరం డీజీపీ ఎన్.సాంబశివరావుతో ఉన్నతాధికారుల గ్రూప్ ఫొటో చిత్రంలో నూతన డీజీపీ ఎం.మాలకొండయ్య తదితరులు

డీజీపీగా మాలకొండయ్య

నూతన డీజీపీగా పి.మాలకొండయ్య ఆదివారం బాధ్యతలు చేపట్టారు. మంగళగిరి ఆరో బెటాలియన్ పోలీస్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డీజీపీగా సేవలు అందించిన నండూరి సాంబశివరావు వీడ్కోలు, మాలకొండయ్య స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో పోలీసు అధికారులు హాజరయ్యారు. మాలకొండయ్య పోలీసు గౌరవ వందనం స్వీకరించారు.



పోలీసు గ్రౌండ్‌లో వీడ్కోలు సభలో గౌరవ వందనం స్వీకరిస్తున్న డీజీపీ ఎన్. సాంబశివరావు



డీజీపీ సాంబశివరావుకు గౌరవ సూచకంగా పోలీసు కవాతు నిర్వహిస్తున్న సిబ్బంది



నూతన డీజీపీ ఎం.మాలకొండయ్యకు పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలుకుతున్న విజయవాడ పోలీసు కమిషనర్ గౌతమ్ సవాంగ్

పది రోజుల్లో ఉల్లిపాలెం వారధి ప్రారంభం

నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా అధికారులు

కోడూరు(అవనిగడ్డ): దివిసీమ ప్రజలు జిల్లా కేంద్రమైన మచిలీపట్నం దగ్గర మార్గంలో చేరుకునేందుకు కృష్ణానదిపై నూతనంగా నిర్మిస్తున్న 'ఉల్లిపాలెం- భవానీపురం' వారధిని మరో పది రోజుల్లో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు బందరు ఆర్డీఓ ఉదయ్‌భాస్కర్ తెలిపారు. ఆదివారం నియోజకవర్గస్థాయి అధికారులతో కలసి నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. జనవరి 2వ తేదీ నుంచి కోడూరు మండలంలో నిర్వహించే 'జన్మభూమి-మా ఊరు' గ్రామసభల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొని, వారధిని ప్రారంభించే అవకాశం ఉందని ఆర్డీఓ తెలిపారు. జనవరి 8 లేదా 11వ తేదీల్లో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. అందుకు సంబంధించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులను ఆర్డీఓ ఆదేశించారు.

హెలిప్యాడ్, సభ ప్రాంగణాలకు స్థలాలు పరిశీలిన..

వారధి ప్రాంతంలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన వెంచర్‌లో హెలీప్యాడ్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఆర్డీఓ, అవనిగడ్డ డీఎస్పీ పోతురాజుతో కలసి పరిశీలించారు. ప్రారంభోత్సవం అనంతరం సభ నిర్వహణకు స్థానిక జెడ్పీ పాఠశాల క్రీడాప్రాంగణంతో పాటు కరకట్ట ఆనుకొని ఉన్న పంటపొలాలను పరిశీలించారు. వెంచర్‌లో వాహనాలు దిగిపోకుండా గ్రావెల్ రోడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

డీఎల్‌పీవో సత్యనారాయణ, తహసీల్దార్ కేఏ నారాయణరెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వరరెడ్డి, ఎంఈఓ టి.వి.ఎం.రామదాసు, ఎస్‌ఐ ఎస్.ప్రియకుమార్, జెడ్పీటీసీ సభ్యుడు బండే శ్రీనివాసరావు పాల్గొన్నారు.



వారధి ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ, డీఎస్పీ

నెల రోజుల గడువు కోరిన గుత్తేదారు..

వారధి ప్రారంభానికి నెల రోజుల గడువు కావాలని గుత్తేదారు సంస్థ అధికారులను కోరింది. ఉల్లిపాలెం, భవానీపురం వైపుల గ్యాబిన్ బాక్స్ (రాతికట్టడం) పనులు ఆలస్యంగా సాగుతున్నాయని, అవి పూర్తి అయితే తప్ప బీటీ రోడ్లు వేసే పరిస్థితి లేదని చెప్పారు. జనవరి నాటికి రంగులతో పాటు డ్రైనేజీలు కూడా పూర్తి చేస్తామని, అప్పటి వరకు ప్రారంభోత్సవం వద్దని అధికారులకు విన్నవించారు. అయితే జన్మభూమి సభలకు ముఖ్యమంత్రి తప్పనిసరిగా వచ్చి వారధిని ప్రారంభిస్తారని, ఎట్టి పరిస్థితుల్లో బీటీ రోడ్లు పూర్తి చేయాలని అధికారులు స్పష్టం చేశారు. దీంతో గుత్తేదారు సంస్థ ప్రతినిధులు ప్రారంభోత్సవంపై మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం.

వచ్చేది ప్రజా ప్రభుత్వమే

ఎమ్మెల్యే రక్షణనిధి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రక్షణనిధి

విస్సన్నపేట(తిరువూరు): రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న కమిటీల ప్రభుత్వానికి ప్రజలు త్వరలో చరమ గీతం పాడనున్నారని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. స్థానిక విలేకరులతో ఆదివారం మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు పట్టం కట్టనున్నారని చెప్పారు. ప్రజాప్రతినిధుల వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ కమిటీల పేరుతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయటం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. ఈ కమిటీల పెత్తనం వలన అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు ఉన్న చోట నియోజకవర్గ ఇన్‌చార్జిల పేరుతో ఓడిన ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెత్తనం ఇవ్వటం న్యాయం కాదన్నారు. ఆత్మగౌరవ దీక్షలు పేరుతో అధికారులను అటు ఇటూ తిప్పుతూ కార్యాలయాల్లో అందుబాటులో లేకుండా మరో పక్క జన్మభూమి పేరుతో మరో పది రోజులు అధికారులు ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు నెక్కళపు కుటుంబరావు ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మద్దిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, ఎంపీపీ భూక్యా రాణి, వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎన్.వి.కుటుంబరావు, జిల్లా కమిటీ సభ్యుడు సిరసాని ప్రకాష్, మండల ప్రధాన కార్యదర్శి ఎ.శివబాజీ,మండల కార్యదర్శులు మేకల రవి,ఎ.శ్రీనివాసరావు, మండల యూత్ అధ్యక్షుడు హరి, ఎస్టీసెల్ జిల్లా, మండల అధ్యక్షులు జీత్యా, డి.శ్రీను, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎస్.కె.జాఫర్‌బాబా, కో ఆప్షన్ సభ్యుడు దస్తగిరి, ఎంపీటీసీ గద్దల చందా, రైతు విభాగం మండల నాయకుడు శేషగిరి, పట్టణ కార్యదర్శులు ఆర్. వెంకటశ్రీనివాసరావు, సత్యనారాయణ, విశాలాంధ్ర పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో ఎదగాలి

పిడుగురాళ్ల:

క్రీడా స్ఫూర్తితో కస్తూర్బా పాఠశాలల విద్యార్థినులు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యాశాఖ ఆర్‌జేడీ శ్రీనివాసులురెడ్డి ఆకాంక్షించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కస్తూర్బా పాఠశాలల క్రీడల పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కస్తూర్బా పాఠశాలల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు, వారికి కావాల్సిన సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఇక్కడ గెలుపొందిన వారికి ప్రత్యేక శిక్షణ ఇప్పించి రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించేలా తయారు చేస్తామన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను, షీల్డులను అందించారు.

విజేతలు వీరే...

వంద మీటర్ల పరుగు పందెంలో రొంపిచర్ల కేజీబీవీ విద్యార్థిని ఎస్. జ్యోతి మొదటి స్థానం, నూజెండ్ల కేజీబీవీ విద్యార్థిని పి. వెంకట రమణ రెండవ స్థానంలో నిలిచారు. 200 మీటర్ల పరుగు పందెంలో నూజెండ్ల కేజీబీవీ విద్యార్థిని వై. మల్లీశ్వరి, కారంపూడి కేజీబీవీ విద్యార్థిని వై. మల్లీశ్వరి మొదటి స్థానంలో, కారంపూడి కేజీబీవీ విద్యార్థిని బి.శిరీష ద్వితీయ స్థానం సాధించారు. లాంగ్ జంప్ విభాగంలో మాచవరం విద్యార్థిని జి. శ్రీలత మొదటి స్థానం, దాచేపల్లి విద్యార్థిని కె. పావని ద్వితీయ స్థానం సాధించారు. షాట్‌పుట్‌లో మాచవరం కేజీబీవీ విద్యార్థిని బి.రమ్యకృష్ణ మొదటి, రెండో స్థానంలో బెల్లంకొండ కేజీబీవీ విద్యార్థిని ఎం. దీప్తి నిలిచారు. డిస్క్‌త్రోలో మాచర్ల కేజీబీవీ విద్యార్థిని ఆర్. అంజలి ప్రథమ స్థానంలో, బెల్లంకొండ కేజీబీవీ విద్యార్థిని ఎన్. గోపిక తులసి ద్వితీయ స్థానంలో నిలిచారు. జావెలిన్ విభాగంలో దాచేపల్లి కేజీబీవీ విద్యార్థిని ఎస్. సౌజన్య ప్రథమ స్థానంలో, బెల్లంకొండ కేజీబీవీ విద్యార్థిని ఎ. కవితాబాయి ద్వితీయ స్థానంలో నిలిచారు. రోప్ స్కిప్పింగ్ విభాగంలో ఎస్. నరసమ్మ ప్రథమ స్థానం, రెండో స్థానంలో ఎస్‌కే రజియాబేగం ద్వితీయ స్థానంలో నిలిచారు. 1500 మీటర్ల విభాగంలో బి. శిరీష మొదటి స్థానం, కె. నాగ మల్లీశ్వరి ద్వితీయ స్థానంలో నిలిచారు.



నేటి నుంచి మరుగుదొడ్లపై ఇంటింటి ప్రచారం

విజయవాడ :

ఆత్మ గౌరవ దీక్షలో భాగంగా సోమవారం నుంచి ఇంటింటికీ వెళ్లి బొట్టుపెట్టి వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. ఆత్మగౌరవ దీక్షలో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ఆది వారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి నగరంలో పలు ప్రాంతాల్లో ఈ ర్యాలీ కొనసాగింది. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, కలెక్టర్ లక్ష్మీకాంతం, జాయింట్ కలెక్టర్ విజయకృష్ణన్ ర్యాలీలో పాల్గొన్నారు. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో 970 పంచాయతీల్లో ముమ్మరంగా మరుగుదొడ్లు నిర్మించామని పేర్కొన్నారు. వీటిని అలంకార ప్రాయంగా కాకుండా పూర్తిగా వినియోగంలోకి తెచ్చేలా జిల్లా యంత్రాంగం ప్రచారం చేస్తోందన్నారు. విజయవాడ సబ్‌కలెక్టర్ హరీష్ తదితరులు అధికారులు పాల్గొన్నారు.


సైకిల్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి దేవినేని ఉమా, కలెక్టర్ లక్ష్మీకాంతం తదితరులు

భారత్ ఆర్ట్ అకాడమీ కార్యక్రమాలకు వరల్డ్ రికార్డ్స్‌లో చోటు

విజయవాడ కల్చరల్: భారత్ ఆర్ట్ అకాడమీ, ఏబీసీ ఫౌండేషన్ సంస్థ నిర్వహించిన అనేక సాంస్కృతిక కార్యక్రమాలను వరల్డ్ రికార్డ్ సంస్థలు తమ పుస్తకంలో నమోదు చేశాయని భారత్ ఆర్ట్ అకాడమీ ప్రతినిధులు డాక్టర్ కేవీ రమణారావు, లలిత ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడలోని శని వారం మాకినేని బసవపున్నయ్య భవన్‌లో 405 మంది కళాకారులు 405 నిమిషాల పాటు కార్యక్రమం నిర్వహించారని, ఆనర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ అరుదైన ఘటనగా భావించి ధ్రువపత్రం సమర్పించిందని వివరించారు. నాట్యాచార్యులు వేదాంతం రామలింగశాస్త్రి, వేదాంతం రాధేశ్యామ్, గాయకుడు జిత్‌మోన్ మిత్రాకు జీవిత సాఫల్య పురస్కారం అందించామని వివరించారు. విజయవాడ సాయిషరీన్ నృత్య అకాడమీ నిర్వాహకురాలు మునిపల్లి మహతి, యల్లాజోస్యుల అనూరాధ, అజయ్‌కుమార్‌ను సత్కారించామని పేర్కొన్నారు.





అంకెలు కలపండి రంగులు వేయండి





పక్కన రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

నాన్నా చెప్పవా

గాల్లోంచి నీటిని వేరు చేయవచ్చా?




గాల్లో అనేక వాయువులతో పాటు నీటి ఆవిరి కూడా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు కదా. గాలి లోని ఈ నీటి ఆవిరిని చల్లార్చి, వేరు చేయడం ద్వారా మనం మంచి తాగునీటిని పొందవచ్చు. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ''వాటర్ మిల్'' (జలయంత్రం) పేరుతో శాస్త్రజ్ఞులు ఈ మధ్యనే ఒక ప్రత్యేక పరికరాన్ని రూపొందించారు. వాటర్ ఫిల్టర్ లాగా చాలా సులభంగా వాడుకొనేందుకు వీలయ్యే ఈ సాధనం త్వరలోనే ప్రపంచమంతటా అందుబాటులోకి వస్తుందని అంటున్నారు. ఏ ప్రదేశంలో ఉంచినప్పటికీ అక్కడి గాలిని స్వీకరించి, అందులోని నీటి ఆవిరిని వేరుచేసి, దానిని చల్లార్చి నీరుగా మార్చి ఈ పరికరం మనకు అందిస్తుంది. ఎడారి ప్రాంతాలు, నీటికి కటకటగా వుండే ప్రాంతాల వారికి 'వాటర్‌మిల్' ఒక వరం లాంటిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇప్పటికి కొన్ని వేల సంవత్సరాల కిందట మన భూగోళం మీద కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తమ నీటి అవసరాలను తీర్చుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. క్రిమియా అనే ఎడారి ప్రాంతంలో నివసించే ప్రజలు దాదాపుగా ఒక పిరమిడ్ ఆకారంలో వుండే కట్టడాలను నిర్మించి వాటి సాయంతో మంచినీటిని ఉత్పత్తి చేసుకునే వారు.


సముద్రం నుంచి బయలుదేరి ఎడారి మీదుగా ప్రయాణించే గాలి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్ల ద్వారా పిరమిడ్ (లాంటి కట్టడం) లోకి వెళ్లేది. ఆ వేడిగాలి పిరమిడ్‌లోకి వెళ్లగానే దాని లోపలి గోడలకు తగిలి చల్లబడేది. ఇందుకు అనువుగా ఆ కట్టడం లోపలి గోడల్లో లెక్కలేనన్ని రంధ్రాలు, చిన్న చిన్న సొరంగ మార్గాలు వుండేవి. ఇలా సముద్రపు గాలి చల్లబడగానే అందులోని నీటి ఆవిరి చిన్న చిన్న తుంపరల్లాగా పిరమిడ్ గోడలకు అంటుకొనేది. ఈ ప్రక్రియ మళ్లీ మళ్లీ జరుగుతూ వుండడంతో చిన్న చిన్న నీటి తుంపరలు క్రమేణా పెద్ద చుక్కలుగా మారి, రాతి కట్టడం గోడల వెంబడి జారి కిందికి చేరుకునేవి. ఆ విధంగా కట్టడం కింది భాగంలో పెద్ద మొత్తంలోనే నీరు సేకరించబడేది. పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన తవ్వకాలలో ఇలాంటి కట్టడాలు బయట పడినప్పుడు వారి తెలివితేటలకు నిజంగానే అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.

లెక్కించండి

కింది బొమ్మలో ఎన్ని త్రికోణాలు ఉన్నాయో లెక్కించండి



కింద ఇచ్చిన ఆవు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



పక్కన ఉన్న ఆరు నీడలలో కింద రంగులలో ఉన్న బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి





త్రికోణాలు: 28

న్యూ జోష్



బీసెంట్‌రోడ్డులో వినియోగదారుల రద్దీ (ఇన్‌సెట్‌లో) ఉర్రూతలూగించిన యువత డ్యాన్స్

నూతన సంవత్సరం వేళ జిల్లామొత్తం జోష్‌లో మునిగితేలింది. 2017కు వీడ్కోలు పడుకుతూ 2018ను కేరింతలు కొడుతూ స్వాగతం పలికారు. హ్యాపీహ్యాపీ న్యూ ఇయర్ అంటూ యువత రోడ్డుపై షికారు చేశారు. క్లబ్‌లు, స్టార్ హోటళ్లలో నిర్వహించిన ఈవెంట్స్‌లో కుటుంబ సమేతంగా పాల్గొని ఎంజాయ్ చేశారు. 'బిగ్గెస్ట్ న్యూ ఇయర్ బాష్' పేరుతో మహాత్మాగాంధీ రోడ్డులోని ఫారచ్యూన్ మురళీపార్క్‌లో నిర్వహించిన వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొని ఎంజాయ్ చేశారు. సినీ ప్రముఖులతో పాటు స్టేజ్ ఆర్టిస్టులు అర్ధరాత్రి వరకూ సందడి చేశారు. చిత్రం శ్రీను, జబర్దస్త్ చిట్టిబాబు, నవీన్, వెన్నెల కిషోర్, గుండు మురళీ, వీజే జాను, సత్య వంటి వారు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పటమట ఆర్టీసీ కాలనీలోని ఫన్ టైం క్లబ్‌లో వేడుకలు జరిగాయి. యాంకర్ వర్ధన, సినీ ప్రముఖులు, హాస్య నటులు పాల్గొన్నారు. మెట్రో పాలిటన్ హోటల్, తాజ్ గేట్‌వే, విజయవాడ క్లబ్, పున్నమి హోటళ్లలో వేడుకలు ఘనంగా జరిగారు.

రోడ్లపై సందడి

నూతన సంవత్సరం వేళ యువకులు రోడ్లపై సందడి చేశారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో స్నేహితులతో కలిసి కేక్‌లు కట్‌చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

– లబ్బీపేట (విజయవాడతూర్పు)



దుమ్మురేపిన డీజే



విజయవాడలోని ఓ హోటల్‌లో కేరింతలు







ఆకట్టుకున్న చిన్నారి ర్యాంప్‌వాక్





స్వీట్, కేక్ దుకాణాల్లో సందడి



వేడుకల్లో చిత్రం శ్రీను, జబర్దస్త్ నటులు

ఇందిరాగాంధీ స్టేడియానికి అధునాతన క్రికెట్ నెట్లు



నెట్లను పరిశీలిస్తున్న ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్ తదితరులు

విజయవాడ స్పోర్ట్స్: కొత్త సంవత్సరంలో ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియానికి అధునాతన క్రికెట్ నెట్లు అందుబాటులోకి వచ్చాయి. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేడీసీఏ-డీవీ కృష్ణారావు స్మారక క్రికెట్ అకాడమీ పేరుతో క్రికెట్ నెట్స్ 1997లో ఏర్పాటయ్యాయి. అనేక జాతీయ, అంతర్జాతీయ క్రికెటర్లు సాధన చేసుకున్న చరిత్ర దీనికి ఉంది. దీనిని ఏసీఏ రూ.25 లక్షలు ఖర్చుపెట్టి అభివృద్ధిచేసింది. ఈ నెట్లను సోమవారం బీసీసీఐ మాజీ ఉపాధ్యక్షుడు గోకరాజు గంగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఏసీఏ ప్రధాన కార్యదర్శి సీహెచ్ అరుణ్‌కుమార్ ఆదివారం నెట్లను పరివీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. కాలనుగుణంగా వస్తున్న మార్పులతో అధునాతన హంగులు సమకూరుస్తూ రూ.25 లక్షలు ఖర్చుపెట్టి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఈ నెట్లను అభివృద్ధి చేసినట్లు అరుణ్‌కుమార్ తెలిపారు. గతంలో కంటే నేలను గ్రీనరీ చేసి 3 అడుగులు ఎత్తు పెంచినట్లు తెలిపారు. ఆరు టర్ఫ్, ఒక ఆస్ట్రోటర్ఫ్, ఒక సిమెంట్ వికెట్‌తో మొత్తం 8 వికెట్లు ఏర్పాటు చేశామన్నారు. రెండు బౌలింగ్ మిషన్లు, 9 మంది కోచ్‌లు, ఆర్మీ నుంచి ప్రత్యేకంగా ఒక ఫిట్‌నెస్ ట్రైనర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వివరించారు. ఉదయం 6 నుంచి 8.30, సాయంత్రం 4 నుంచి 6.30 గంటల వరకు నెట్స్ అందుబాటులో ఉంటాయన్నారు. 2017లో జిల్లా క్రికెట్ జట్లు అన్ని ఫార్మెట్లలో విజయాలు సాధించాయని, 2018లో కూడా ఇంతకుంటే మంచి ఫామ్‌ను కొనసాగిస్తుందని అరుణ్‌కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. నెట్లను కేడీసీఏ కార్యదర్శి ఎ.యల్లారావు, సంయుక్త కార్యదర్శి బాపూజీ, ఏసీఏ మీడియా మేనేజర్ సీఆర్ మోహన్, కోచ్ పరిశీలించారు.

ముగిసిన ఎడ్లబండలాగుడు పోటీలు


బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న డాక్టర్ జగన్మోహన్‌రావు

చందర్లపాడు (నందిగామ): తెలుగు వారి సంస్కృతి, సంప్రదాయాల్లో ఎడ్ల పందాలకు ఎనలేని ప్రాధాన్యం ఉందని, వాటిని కాపాడుకుని భవిష్యత్ తరాల వారికి అందించాల్సిన బాధ్యత మనపై ఉందని వైఎస్సార్ సీపీ నందిగామ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు అన్నారు. బాబూజగ్జీవన్‌రామ్ యూత్ ఆధ్వర్యంలో మండలంలోని చింతలపాడు గ్రామంలో నిర్వహించి ఎడ్ల బండలాగుడు పోటీలు ఆదివారం మగిశాయి. ఆరుపళ్ల విభాగం పోటీలను డాక్టర్ జగన్మోహన్‌రావు ప్రారంభించారు. చింతలపాడు, బ్రహ్మబొట్లవారిపాలెం గ్రామాలకు చెందిన పయ్యావుల నాగేశ్వరరావు, పాలెం సైదారావుకు చెందిన జత 4,250 అడుగుల దూరంలాగి మొదటిస్థానంలో నిలిచింది. తెలంగాణ రాష్ట్రం, సూర్యపేట జిల్లా మేళ్ల చెరువు గ్రామానికి చెందిన వీరంరెడ్డి కార్తీక్ రెడ్డికి చెందిన ఎడ్లజత 4వేల అడుగుల దూరం లాగి ద్వితీయస్థానం, కోదాడ మండలం రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన కొప్పుల హేమలతారెడ్డికి చెందిన ఎడ్లజత3,677 అడుగుల దూరంలాగి తృతీయస్థానం, గుంటూరు జిల్లా అమరావతి మండలం జిడుగు గ్రామానికి చెందిన సాయిభవనశ్రీ ఎడ్లజత 3,250 అడుగుల దూరంలాగి నాల్గో స్థానంలో నిలిచాయి. మాజీ సర్పంచి కురగంటి నామనాథం, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెలగపూడి వెంకటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోట బుచ్చయ్య చౌదరీ తదితరులు పాల్గొన్నారు.

కొండలమ్మకు ప్రత్యేక పూజలు



వేమవరం(గుడ్లవల్లేరు): స్థానిక కొండలమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. పొంగళ్లు తయారుచేసి భక్తులు తమ మొక్కు బడులు తీర్చుకున్నారు. అమ్మవారి దర్శనానికి క్యూలైన్లలో బారులు తీరారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈఓ గోగినేని లీలాకుమార్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

మసీదు మౌజన్ హత్యకు ఖండన

గంగూరు(పెనమలూరు): రాజమండ్రిలో మసీదులో మౌజన్‌ను దారుణంగా హత్య చేయటాన్ని గంగూరు ముస్లిం మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ ఫిజీ ఆదివారం వివరాలు తెలుపుతూ రాజమండ్రి లో లాలా చెరువు వద్ద ఉన్న నూరాని మసీదులో మౌజన్ దారుణ హత్యకు గురికావటం పై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముస్లింలు ,క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను ఖండించారు. నంద్యాల పట్టణంలో శ్రీశైలం ఎమ్మెల్యే అనుచరులు మసీదులోకి ప్రవేశించి పవిత్ర గ్రంథాలను తీసుకు వెళ్లి మసీదు స్థలం తమదని బోర్డు పెట్టడం దారుణమన్నారు. పై ఘటనల పై ప్రభుత్వం విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు సలాఉద్దీన్, గని, అజామ్ పాల్గొన్నారు.

దస్తావేజు లేఖర్లకు లైసెన్సు మంజూరు చేయాలి

కంకిపాడు: రిజిష్ట్రేషన్ శాఖలో ముఖ్యపాత్ర పోషిస్తున్న దస్తావేజు లేఖరులకు లైసెన్సులు మంజూరు చేయాలని దస్తావేజు లేఖర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మలపల్లి హరికృష్ణ, సంఘం లీగల్‌సెల్ చైర్మన్ యలమంచిలి కిషోర్‌బాబు విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు ఆదివారం గన్నవరంలో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడును కలిసి దస్తావేజు లేఖరుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. హరికృష్ణ కంకిపాడులో విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ సంస్కరణలో దస్తావేజు లేఖరులను భాగస్వాములను చేయాలని, లైసెన్సులు మంజూరు చేయాలని విజ్ఞప్తిచేసినట్లు వివరించారు.

అండర్ 19 కబడ్డీ పోటీలు ప్రారంభం

కంచికచర్ల(నందిగామ): యువత దురలవాట్లకు, వ్యసనాలకు దూరంగా ఉండాలని నందిగామ రూరల్ సర్కిల్ సీఐ ఆళ్ల నవీన్ నరసింహామూర్తి పేర్కొన్నారు. భీమ్ కోరేగాన్ యుద్ధ విజయోత్సవాన్ని పురస్కరించుకుని బహుజన స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జెడ్పీ ఉన్నతపాఠశాలలో అండర్ 19 కబడ్డీ పోటీలను ప్రారంభించారు. బహుజన స్టూడెంట్ యూనియన్ నాయకుడు బట్రె ఉదయ్‌కిరణ్ మాట్లాడుతూ, ప్రతి బహుజనుడు మేధావుల సిద్ధాంతాలను, వీరుల త్యాగాలను గుర్తించుకుని జీవితంలో ఎదగాలన్నారు. అమర్లపూడి యోహాన్, బట్రె విష్ణువర్ధనరావు, భిక్షాలు, క్రాంతికుమార్, నీలం రవి, బాబు, నవీన్‌బాబు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

పటమట(విజయవాడ తూర్పు): నిరంతరం ఉపాధ్యాయుల పక్షాన పోరాడుతూ వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్ యూనియన్(పీఆర్‌టీయూ) నిరంతరం కృషి చేస్తోందని, ఉపాధ్యాయుల సంక్షేమానికి వినూత్నమైన విధానాలను అనుసరిస్తున్నామని జిల్లా అధ్యక్షుడు జీవీఎస్ పెరుమాళ్లు అన్నారు. ఆదివారం పటమట కరణం బజారులోని పీఆర్‌టీయూ విజయవాడ శాఖ కార్యాలయంలో సంస్థ పాకెట్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై పోరాడేది పీఆర్‌టీయూ మాత్రమేనని అన్నారు. జిల్లా కార్యదర్శి డి. శ్రీను, నగర శాఖ అధ్యక్షుడు ఈ.వెంకటరెడ్డి, ఎ.శ్రీనివాసరావు, నాయకులు ఎస్. సతీష్, జి. వెంకట్రావు, సీహెచ్ వెంకట్రావు, ఎస్. శ్రీనివాసరావు, పి. అన్నపూర్ణ ప్రసాద్, పి. సుధాకర్, ఎస్.వి శ్యాం ప్రసాద్ పాల్గొన్నారు.

అధికార పార్టీకి చెంప పెట్టు

ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ టౌన్: ఒక పార్టీపై పోటీ చేసి గెలిచి ఇతర పార్టీలకు వెళ్లేవారికి, అధికార పార్టీకి రవికాంత్ చేసిన రాజకీయ చతురత చెంప పెట్టు వంటిదని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్నారు. స్థానిక శరత్ టాకీస్‌లోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాని మాట్లాడారు. ఏడాది క్రితం తన స్వయం కృషితో, పలుకుబడితో కైవసం చేసుకున్న పురపాలక సంఘ పాలనా అధికారాన్ని వ్యక్తిగత స్వార్థానికి తాకట్టుపెట్టిన మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావుకు ఇది కోలుకోలేని దెబ్బ అన్నారు. పార్టీ ఫిరాయించిన ప్రతి ఒక్కరికీ ఇది గుర్తుండిపోతుందన్నారు. ఒక చిన్న కౌన్సిలర్ పార్టీ ఫిరాయింపునకు ఇద్దరు మంత్రులు, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ వచ్చారంటే వారి దిగజారుడు తనాన్ని తెలియజేస్తోందన్నారు. తనను నమ్మి గుడివాడ ప్రజలు పురపాలక సంఘ పాలనా బాధ్యతలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇచ్చారన్నారు. ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. తప్పుడు కేసులు పెట్టి డబ్బుకు ప్రలోభాలు పెట్టి భయభ్రాంతులకు గురిచేసి పార్టీ ఫిరాయింపునకు పాల్పడితే తెలుగుదేశం పార్టీ బలపడుతుందనుకోవడం తెలివి తక్కువ అని ఎద్దేవా చేశారు. రవి కాంత్‌ను కేసుల్లో ఇరికిస్తామని భయపెడితే తాను అండగా ఉన్నానని పేర్కొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాని

నాని అన్నకు తెలిసే చేశా..

చౌరగుడి రవికాంత్ మాట్లాడుతూ తాను తెలుగుదేశం పార్టీలోకి వెళ్లడం, తనను ప్రలోభాలకు గురిచేయడం, బెదిరించడం వంటివి అన్నీ తన సోదరుడు, ఎమ్మెల్యే కొడాలి నానికి తెలుసన్నారు. తాను తెలుగుదేశంలోకి వస్తానంటే పార్టీ నాయకులు ఎలా నమ్మారో అర్థం కావడం లేదు. హౌస్ ఫర్ ఆల్ స్కీమ్‌లో 20 ఇళ్ల ఇస్తామని ఒక్కొక్కటి రూ.40 వేలకు అమ్ముకోమని తనకు టీడీపీ నాయకులు చెప్పారన్నారు. వైఎస్సార్ సీపీ స్టీరింగ్ కమిటీ సభ్యులు మండలి హనుమంతరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ అడపా వెంకట రమణ(బాబ్జి), పార్టీ పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు పాలేటి చంటి, రూరల్ మండలాధ్యక్షుడు విక్టర్, జమదగ్ని, చంద్రపాల్, లోయ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓవరాల్ చాంప్ గుడ్లవల్లేరు



విజేతలతో ప్రిన్సిపాల్ రామాంజనేయులు

గుడ్లవల్లేరు(గుడివాడ): రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థులకు నిర్వహించే జిల్లా స్థాయి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో గుడ్లవల్లేరు ఏఏఎన్ఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ విద్యార్థులకు ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.ఎస్.ఎస్.వి.రామాంజనేయులు తెలిపారు. కళాశాలలో ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 28 నుంచి 30వ తేదీ వరకూ ఒంగోలు పేస్ ఇంజనీరింగ్ కాలేజీలో రాష్ట్రస్థాయి 22వ బాలబాలికల క్రీడాపోటీలు నిర్వహించారన్నారు. ఈ పోటీల్లో బాలికలు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు చెప్పారు. అనంతరం బహుమతులు సాధించిన విజేతలతో పాటు వారికి శిక్షణ ఇచ్చిన పీడీలు వి.శ్రీనివాసరావు, కె.పోతురాజును అభినందించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి సత్యనారాయణ, సహ కార్యదర్శి రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీల ఐక్యతకు కృషిచేస్తాం



గుణదల (విజయవాడ తూర్పు): రాష్ట్రంలోని బీసీలను ఐక్యపరిచి, వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి చక్రవర్తి అన్నారు. మారుతీనగర్‌లోని ఆయన కార్యాలయంలో ఆదివారం సాయంత్రం సంఘ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బీసీలను సామాజికంగా చైతన్య పరిచే దిశగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు.ఈ మేరకు ప్రభుత్వం తగిన సహాయ సహకారాలు అందించాలని కోరారు.అనంతరం ఏపీబీసీ యువజన సంఘం నగర అధ్యక్షుడిగా వల్లెపు వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా తన్నీరు నిరీక్షణ్ కుమార్‌లను నియమించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగానూతన సంవత్సర కాలెండర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో బ్రహ్మం, ఉమ, భానుశంకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం



క్రిస్మస్ ముగింపు వేడుకల్లో కేక్ కట్‌చేస్తున్న వంగవీటి రాధాకృష్ణ

వించిపేట (విజయవాడ పశ్చిమం) :క్రీస్తు బోధించిన శాంతి, దయ, కరుణ, త్యాగం సర్వ మానవాళికి అనుసరణీయమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగవీటి రాధాకృష్ణ తెలిపారు. చిట్టినగర్ బ్రైలర్‌పేటలో వేళాంగిణి మాత యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన క్రిస్మస్ ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన పశువుల పాకలోని బాల ఏసు ప్రతిమకు పూలమాలలు వేసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాలుగా క్రిస్మస్ పండుగను అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో చేయడం అభినందనీయమని తెలిపారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న యువజన సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు లకమాల రామారావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా న్యూ ఇయర్ కేక్‌ను కట్‌చేసి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు, చిన్నారులకు నిర్వహించిన ముగ్గులు, ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి రాధాకృష్ణ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు చిల్లపల్లి మోహన్, గుంటూరు జిల్లా వైఎస్సార్ సీపీ యువనాయకుడు యర్రమాల విజయ్ కిరణ్, దాసి జయప్రకాష్ కెనడి, కోపెల మోహన్, చింతలపూడి పవన్, భూపతి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చెరువుల తవ్వకాలపై అధికారుల కొరడా



మచిలీపట్నం సబర్బన్ (మచిలీపట్నం): మండలంలోని పెదపట్నం గ్రామంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా జరుగుతున్న చేపల చెరువుల తవ్వకాలపై అధికారులు కొరడా ఝులిపించారు. గ్రామస్తులు ఇచ్చిన సమాచారంతో తహసీల్దార్ బి.నారదముని ఆదేశాల మేరకు ఎంఆర్ఐ చక్రధర్, వీఆర్వో దివ్య గ్రామంలో క్షేత్ర స్థాయి విచారణ నిర్వహించారు. ఈ విచారణలో నాలుగు ప్రదేశాల్లో అనుమతులు లేకుండా చెరువులు తవ్వుతున్నట్లు గుర్తించారు. అమలాపురానికి చెందిన గుత్తుల సత్తిరాజు, తమ్ము దానయ్య, ఏడుకొండలు, తిరుమలశెట్టి ధర్మరాజు, చెన్ను భిక్షాలు, చెన్ను రంగారావు, తిరుమాని పద్మావతి, కె.వెంకటేశ్వర్లు సర్వే నంబర్ 455,456,461లలో ఐదు పొక్లెయిన్లు, రెండు డ్రోజర్లతో అక్రమంగా చెరువులు తవ్వుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పొక్లెయిన్లు, డ్రోజర్లను స్వాధీనం చేసుకుని మచిలీపట్నం తరలించనున్నట్లు తహసీల్దార్ నారదముని తెలిపారు. బాధ్యులతో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.





కొండంత ఓదార్పు


పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

పెద్ద దిక్కు నువ్వే


అవ్వ సమస్యను ఆలకిస్తూ..

సంతోషాల సెల్ఫీ


జగనన్నతో సెల్ఫీ

అన్న దీవెన


చిన్నారికి నామకరణం చేసి.. చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..

Praja Sankalpa Yaatra



నవ సంకల్పం

నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.



కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.


అన్నయ్య దీవెన : చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తున్న జగనన్న

చిట్టి తల్లికి నామకరణం


చిన్నారికి విజయమ్మ అని నామకరణం చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి


సంఘ మిత్రల సమస్యలు వింటూ..

కొండంత ఆసరా..


అవ్వా.. మీ వెంటే ఉంటా..

జ'గ'నానందం


జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు

ఆరోగ్యంపై ఆరా


కన్నీళ్లు తుడుస్తూ..

భవిష్యత్‌కు భరోసా


రాజన్న బిడ్డను చూసి ఆనందం

ఆప్యాయతకు అండ


కష్టాలు వింటూ ..

విరిసి..మురిసి

పూల బాటలో పాదయాత్ర




అన్నయ్యతో చెల్లెమ్మలు


నిఘా నీడ : డ్రోన్ కెమెరాలతో పరిశీలన


మహా నివాళి: వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి

ఓటేయలేదని..



'అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు' అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు. – చిత్తూరు అర్బన్

'పట్టు'తప్పుతున్నాం!



'పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టు గూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..' అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్ల బైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు. – చిత్తూరు అర్బన్

ప్రశ్నిస్తే అరెస్టులు



'అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్కూడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా' అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. – చిత్తూరు అర్బన్

బాబు మోసం



'డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం' అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు. – తంబళ్లపల్లె